Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 25 | సంచిక : 168 | హైదరాబాద్ | బుధవారం 25 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## బనకచర్లపై ఎక్కడైనా చర్చకు సిద్ధం

రేవంత్‌రెడ్డి.. మీ హామీలు అమలయ్యేదాకా వెంటపడుతూనే ఉంటాం

మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

'హామీల గురించి ప్రశ్నిస్తున్నందుకే రేవంత్‌రెడ్డి మాపై ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. మేము సంయమనం పాటిస్తాం. మీరిచ్చిన హామీలు అమలయ్యేదాకా మీ వెంటపడుతూనే ఉంటాం. మీ అబద్ధాల పుట్టను బద్దలుకొడతాం' అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ మేరకు ఆయన

- మిగతా 2వ పేజీలో



# అసెంబ్లీలోనే చర్చిద్దాం

## ఆధారాలతో సహా శాసనసభకు వస్తా

- గోదావరి జలాలపై ఒకరోజు.. కృష్ణాపై రెండోరోజు మాట్లాడదాం
- రాష్ట్రానికి ద్రోహం చేసిందెవరో తేల్చుదాం
- కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్
- తెలంగాణకు శాశ్వత మరణశాసనం రాసిందే మీరంటూ ధ్వజం
- అండగా ఉండండి.. ఆశీర్వదించండని రైతులకు వినతి
- రైతు భరోసా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి ఉద్వేగ ప్రసంగం

2లో

కృష్ణా, గోదావరి నదీజలాల విషయంలో తెలంగాణకు శాశ్వత మరణశాసనం రాసిందే కేసీఆర్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన సంతకాలు, పూర్తి ఆధారాలతో సహా అసెంబ్లీకి వస్తానని, తెలంగాణకు ద్రోహం చేసిందెవరో శాసనసభలోనే తేల్చుకుందామంటూ ఆయన సవాల్ విసిరారు.

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన రైతుభరోసా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి కార్యక్రమానికి హాజరైన రైతులను ఉద్దేశించి ఆయన ఉద్వేగంగా



## అన్నీ ఎగ్గొట్టి.. పండగ చేసుకోమంటారా?

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

పదేళ్ల కేసీఆర్ పాలనలో వ్యవసాయం పండగలా ఉంటే, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో మాత్రం దండగయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ మోసాలకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'రూ. 10వేల రైతుబంధు స్థానంలో రూ. 15 వేల రైతుభరోసా ఇస్తామని ఓట్లు వేయించుకున్నారు. ఇప్పుడు రూ. 12 వేలకే కుదించడం సంబరమా? రైతుభరోసాను రెండుసార్లు ఎగ్గొట్టి ఇప్పుడు మళ్లీ ఓట్ల కోసం ఆగమేఘాల మీద డబ్బులు వేయడం సంబరమా? వ్యవసాయం అంటే రైతుభరోసా ఒక్కటేనా? సాగునీటితో రైతుకు ప్రోత్సాహం ఇవ్వాలి. ఉచిత కరెంటుతో సాగుకు ఊతమివ్వాలి. పంట పెట్టుబడికి రైతుబంధుతో వెన్నుదన్నుగా నిలవాలి. మట్టిని నమ్ముకున్న

- మిగతా 2వ పేజీలో



## భూముల హక్కులు, పత్రాల ప్రామాణికతను హైకోర్టులు తేల్చలేవు

అలాంటి వివాదాల పరిష్కారానికి సివిల్ కోర్టే సరైన వేదిక

బంజారాహిల్స్ దివాన్ భూములపై ఉన్నత న్యాయస్థానం తీర్పు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

భూములకు సంబంధించిన హక్కులతోపాటు వాటికి సంబంధించిన పత్రాల ప్రామాణికతను తేల్చే పరిధి ఈ న్యాయస్థానానికి లేదని హైకోర్టు తీర్పు వెలువరించింది. సందేహాలను తేల్చాల్సింది సివిల్ కోర్టులేనని తేల్చిచెప్పింది. హైదరాబాద్ షేక్‌పేట గ్రామం బంజారాహిల్స్ సర్వే నం.396లో ఏడు ఎకరాలు (రాక్ క్లిఫ్) భూములకు సంబంధించి దివాన్ మహారాజా కిషన్

- మిగతా 2వ పేజీలో



## ఎన్నికలను ఎదుర్కోలేకే ఫోన్ ట్యాపింగ్

ఈ కేసు విచారణ చేతకాకపోతే సీబీఐకి అప్పగించాలి

సిట్‌కు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం భాజపా ఎంపీ ఈటల రాజేందర్

నేతలు ప్రేమేందర్‌రెడ్డి సతీష్‌సాగర్‌లు కూడా విచారణకు హాజరు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ నత్తనడకన సాగుతోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. అధికారులందరూ గత ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించారని ఆరోపించారు. ఎస్‌ఐబీ మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సీఎం కేసీఆర్ కోసం పనిచేశారని మండిపడ్డారు. మంగళవారం ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడారు. "ఫోన్ ట్యాపింగ్‌లో నేనే మొదటి బాధితుడిని. నా కుటుంబ సభ్యులు, డ్రైవర్లు, గన్‌మెన్‌లపైనా నిఘా పెట్టారు. మునుగోడు ఉపఎన్నిక సమయంలో మేం ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ఎన్నికలను ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారు. జడ్జిలు, మంత్రుల ఫోన్లనూ

- మిగతా 2వ పేజీలో



## తెలంగాణ క్యాడర్‌కు ఆమ్రపాలి: క్యాట్ తీర్పు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలిని తెలంగాణ క్యాడర్ సర్వీసులోకి తీసుకోవాలని ఆదేశిస్తూ కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్(క్యాట్) మంగళవారం తీర్పు వెలువరించింది. ప్రస్తుతం ఏపీ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా పనిచేస్తున్న ఆమెను

- మిగతా 2వ పేజీలో

## మూడు లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

1.03 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం: పొంగులేటి

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్



రాష్ట్రంలో ఇప్పటివరకు 3 లక్షలకుపైగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో 2.37 లక్షల ఇళ్లకు మంజూరు పత్రాలు అందించగా 1.03 లక్షల ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని... నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లపై మంగళవారం ఆయన సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 23వ తేదీ వరకు జీహెచ్ఎంసీ మినహా మిగిలిన 95 నియోజకవర్గాలకుగాను 88 స్థానాల్లో లబ్ధిదారుల ఎంపిక పూర్తయిందని తెలిపారు. సూర్యాపేట, పెద్దపల్లి, భూపాలపల్లి, హనుమకొండ, వికారాబాద్, సిద్దిపేట, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల పనితీరు మెరుగుపడాలని అధికారులకు సూచించారు. "ఇందిరమ్మ ఇళ్ల కోసం ఉచితంగా అందిస్తున్న 40 టన్నుల ఇసుకను ప్రతి లబ్ధిదారు ఉపయోగించుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలి. ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రతి సోమవారం లబ్ధిదారుల

- మిగతా 2వ పేజీలో



# యుద్ధ విరామం

## శాంతించిన ఇజ్రాయెల్, ఇరాన్

- కాల్పుల విరమణ ప్రకటించిన ట్రంప్
- 3 గంటల్లోనే ఇరాన్ ఉల్లంఘనకు పాల్పడిందన్న ఇజ్రాయెల్
- తమ దేశంలో నలుగురు చనిపోయారని వెల్లడి
- ప్రతి దాడుల హెచ్చరిక.. హద్దు మీరలేదన్న ఇరాన్

2లో

రణరంగంగా మారిన పశ్చిమాసియా శాంతించింది. ఇజ్రాయెల్, ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచే కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారికంగా ప్రకటన చేశారు.

# అసెంబ్లీలోనే చర్చిద్దాం



(మొదటి పేజీ తరువాయి)

ప్రసంగించారు. "తర్వాత మన ఛాలెంజ్ రాజీవ్ యువ వికాసమే. యువతను ఆదుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకొని వస్తాం. పదేళ్లు అధికారంలో ఉంటాం. మిమ్మల్నందరినీ గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ, సోనియమ్మ తీసుకుంటారు" అని రేవంత్‌రెడ్డి విన్నవించారు.

### మా మొదటి ప్రాధాన్యం రైతులే

"రైతుభరోసాలో భాగంగా రూ.9వేల కోట్లను 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమచేశాం. ఈ సంతోష సమయంలో సచివాలయం సాక్షిగా ఇక్కడ... రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల రైతు కుటుంబాల సభ్యులు సంబరాలు చేసుకుంటున్నారు.

మా మొదటి ప్రాధాన్యం రైతులు.. ఆ తర్వాత మా ఆడబిడ్డలు, తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థులు. అందుకే ప్రజాప్రభుత్వం ఏర్పడిన మొదటి మూడు నెలల్లోనే రూ.7,625 కోట్లను ఒకే విడతలో రైతుల ఖాతాల్లో వేశాం. మొదటి సంవత్సరంలోనే 25,35,964 మంది రైతుల ఖాతాల్లో రూ.20,617 కోట్లను వేశాం. ఆనాటి సీఎం శాసనసభ సాక్షిగా "వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే... రైతులు పండించిన వడ్లను కొనబోం.. అది మా బాధ్యత కాదు" అని చెప్పారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే... 'మీరు వరి పండించండి. చివరి గింజ వరకూ కొంటాం. సన్నవడ్లకు 500 బోనస్ఇస్తాం' భరోసా ఇచ్చాం. మా మాటపై విశ్వాసముంచిన రైతులు 2.80 కోట్ల టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచారు.

### మీరెలా ఐశ్వర్యవంతులయ్యారు?

రూ.16 వేల కోట్ల మిగులుతో ఉన్నప్పుడు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్... పదేళ్లలోనే రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేసి మాకు అప్పగించారు. రైతులకు నీళ్లిస్తున్నామంటూ కాళేశ్వరం పేరిట రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు.నేనీ వేదికపై నుంచి అడగదలచుకున్నా... తెలంగాణ రాకముందు మీ ఆర్థిక పరిస్థితి ఏమిటి? హరీశ్‌రావుకు మొయినాబాద్‌లో, కేటీఆర్‌కు జన్వాడలో, కేసీఆర్‌కు ఎర్రవల్లిలో ఫామ్‌హౌస్‌లు ఎట్లా వచ్చాయి? ఛానళ్లు, పేపర్లకు రూ.వేల కోట్ల పెట్టుబడులు ఎలా వచ్చాయి? మీరెలా ఐశ్వర్యవంతులయ్యారు? మరి దేశంలోనే ధనిక రాష్ట్రమైన తెలంగాణ ఎందుకు దివాలా తీసింది?

### ఆలోచన చేయండి.. బేరీజు వేయండి

అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 60 వేల మంది నిరుద్యోగులకు నియామకాలిచ్చిన ప్రభుత్వం మాది. రైతు రుణమాఫీ, రైతుభరోసా, గిట్టుబాటు ధర, సన్నాలకు బోనస్, ఉచిత కరెంటు, స్ప్రింక్లర్లు, డ్రిప్‌లు, గిరి వికాసంలో సోలార్ పంప్‌సెట్లు, పంట కొనుగోలు... ఇలా దేనిపై చర్చ పెడతారో చెప్పండి కేసీఆర్? మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, పెట్రోల్ బంక్‌లు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ బస్సుల వంటి వాటితో ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాం. ఈ వేదిక నుంచి నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు విన్నవిస్తున్నా... ఆలోచన చేయండి.. బేరీజు వేయండి. పదేళ్ల వారి పాలన ఎలా ఉందో.. 18 నెలల మా ప్రజాపాలన ఎలా ఉందో చర్చ పెట్టండి.

రేవంత్‌రెడ్డి వచ్చాక గోదావరి-బనకచర్లతో చంద్రబాబుకు నీళ్లిస్తున్నారని కేసీఆర్ దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు. చంద్రబాబుతో ఉండాలనుకుంటే అక్కడే ఉండేవాడిని కదా? ఆనాడు సోనియమ్మను నమ్మించి, కాళ్లకు దండం పెట్టి, కాంగ్రెస్‌తోనే ఉంటానని అబద్ధాలు చెప్పి, మోసం చేసిన చరిత్ర మీది. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు అండగా నిలబడాలని, నేను చంద్రబాబును కాదనుకొని, కాంగ్రెస్‌లో చేరి, ప్రజాప్రభుత్వం తేవడానికి ప్రజలందరితో కలిసి నడిచా.

### మీ హయాంలోనే కదా.. ఏపీలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది!

ఇవాళ నేను చంద్రశేఖర్‌రావును సూటిగా అడుగుతున్నా.. చిత్తశుద్ధి ఉంటే గోదావరి జలాలపై శాసనసభలో చర్చపెడతాం. ప్రతిపక్షనేతగా స్పీకర్‌కు లేఖ రాయండి. మీరు చెప్పిన తేదీన అసెంబ్లీ పెట్టించే బాధ్యత మా శ్రీధర్‌బాబు తీసుకుంటారు. గోదావరి జలాల్లో తెలంగాణకు అన్యాయం చేసిందెవరు? ప్రాణహిత-చేవెళ్లను తరలించి రూ.లక్ష కోట్లు దోచుకున్నదెవరు? గోదావరి జలాల్లో 3,000 టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయని, రాయలసీమకు తరలించాలని 2016లో చెప్పిందెవరు? మీరు చెప్పిన తర్వాతే.. ఉమాభారతి ఆదేశాల మేరకు చంద్రబాబు 2016లో జీవో ఇచ్చిన మాట నిజం కాదా? వాప్కోస్ సంస్థ 400 టీఎంసీలు నీళ్లు బనకచర్లకు తరలించడానికి రిపోర్ట్ ఇవ్వడం వాస్తవం కాదా? మీ వంది మాగధులతో, అల్లుడితో మాట్లాడించడం కాదు... నేను సిద్ధంగా ఉన్నా. అసెంబ్లీలో ఎదురెదురుగా మాట్లాడుదాం. ఎవరు తెలంగాణకు అన్యాయం చేశారో చర్చించడానికి సిద్ధంగా ఉన్నారా? ఒక రోజు గోదావరిపై... రెండోరోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. తెలంగాణ విడిపోయినప్పుడు ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకాలు పెట్టి, తెలంగాణకు శాశ్వతంగా మరణశాసనం చేసింది మీరు కాదా? సంతకాలు, ఆధారాలతో సహా అసెంబ్లీకి వస్తా. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఏపీలో ముచ్చుమర్రి పనులు మొదలవలేదా? మీరున్నప్పుడే జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు టెండర్లు పిలవలేదా? పోతిరెడ్డిపాడు నుంచి రోజుకు 10 టీఎంసీల నీటిని తరలించుకుపోవడానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేసింది... మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కదా..? మీ తప్పులను కప్పిపుచ్చడానికే మీ అల్లుడు నన్ను తిడుతున్నారు. తెలంగాణలో భారాస చచ్చిన పాము. గోదావరి జలాల సెంటిమెంట్‌తో మంటలు పెట్టి పార్టీని మళ్లీ బతికించాలని ప్రయత్నిస్తున్నారు. ఏపీకి అనుమతిస్తే సుప్రీంకోర్టులోనే కలుసుకుందామంటూ నేను, మా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా చెప్పివచ్చాం. మా చిత్తశుద్ధిని మీరా ప్రశ్నించేది" అంటూ సీఎం నిప్పులు చెరిగారు.

### కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం: భట్టి విక్రమార్క

కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, వ్యవసాయమంటేనే కాంగ్రెస్ అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టంచేశారు.రైతుభరోసా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ... "భారతదేశ చరిత్రలో రైతుభరోసా కింద తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేయడం ఇదే ప్రథమం. హరితవిప్లవం, బహుళార్థ సాధక ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ పథకాలు, పంటలకు గిట్టుబాటు ధరలు, రైతులకు రుణాలివ్వాలంటూ బ్యాంకులకు నిబంధనల విధింపు వంటివన్నీ కాంగ్రెస్ పార్టీ ఘనతే. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీని చేశాం. కౌలు రైతులకు, భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏటా రూ.12 వేలు ఇస్తున్నాం" అని తెలిపారు.

### సాధ్యంచేసి చూపించాం: తుమ్మల

రైతు సంక్షేమానికి రూ.లక్ష కోట్లు ఖర్చు చేశామంటూ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. "సంక్షోభం నుంచి సంక్షేమాన్ని, విధ్వంసం నుంచి వికాసాన్ని కేవలం ఏడాదిన్నర పాలనలో సాధ్యంచేసి చూపించాం. సాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైనన్ని నిధులు కేటాయిస్తున్నాం. తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేసి కాంగ్రెస్ అంటే కోతల ప్రభుత్వమంటూ విమర్శించిన వారి నోళ్లను మూయించాం. రైతుల ప్రయోజనార్థం వివిధ పథకాలు రూపొందిస్తుంటే ప్రతిపక్ష పార్టీ నేతలు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు" అని మండిపడ్డారు.

### ప్రాజెక్టుల అసంపూర్తికి కారణం కాదా కేసీఆర్?

ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, ప్రాణహిత-చేవెళ్ల... ఇలా ఏ ప్రాజెక్టు చూసినా ఆగిపోయింది. ప్రాణహిత-చేవెళ్ల పేరు, అంచనాలు మార్చి.. రూ.లక్ష కోట్లు కొల్లగొట్టిన కాళేశ్వరం.. కట్టిన మూడేళ్లకే కూలేశ్వరం అయింది. దీనికి కారణం మీ అవినీతి కాదా? వివిధ ప్రాజెక్టులకు కాంట్రాక్టర్లకు రూ.2 లక్షల కోట్ల బిల్లులు చెల్లించారు. మరి రూ.వేయి కోట్లతో పూర్తి కావాల్సిన కల్వకుర్తి ఎందుకు ఆగింది? రూ.300 కోట్లతో పూర్తవ్వాల్సిన భీమా, రూ.200 కోట్లతో చేయాల్సిన నెట్టెంపాడు ఎందుకు కాలేదు? ఇవన్నీ ఆగిపోవడానికి మీరు కారణం కాదా కేసీఆర్?

# యుద్ధ విరామం





### వాషింగ్టన్, టెల్ అవీవ్, టెహ్రాన్

ఆ తర్వాత యుద్ధ విమానాలు శాంతించాయి. అయితే అంగీకారం కుదిరిన 3 గంటల్లోనే ఇరాన్ తమపై క్షిపణులను ప్రయోగించిందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ప్రతి దాడుల హెచ్చరికలు చేసింది. అంతేకాదు.. ఇరాన్‌పై దాడులకు ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు బయలుదేరాయి. అయితే ట్రంప్ హెచ్చరికలతో అవి వెనక్కి వచ్చాయి. ఇజ్రాయెల్ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. తాము కాల్పుల విరమణకు కట్టుబడి ఉన్నామని, ఎటువంటి దాడులు చేయలేదని స్పష్టంచేసింది. మరోవైపు కాల్పుల విరమణను రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వాగతించారు. సౌదీ అరేబియా, ఈజిప్టు కూడా స్వాగతించాయి.

### ముగిసిన 12 రోజుల యుద్ధం

ఖతార్‌లోని అమెరికా వైమానిక స్థావరంపై క్షిపణులతో సోమవారం రాత్రి పరిమితంగా ఇరాన్ దాడులు చేసిన అనంతరం మంగళవారం ఉదయం కాల్పుల విరమణను ట్రంప్ ప్రకటించారు. ట్రంప్ ప్రకటనకు, కాల్పుల విరమణ అమల్లోకి రావడానికి మధ్య ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ప్రతిగా ఇరాన్ జరిపిన దాడుల్లో నలుగురు ఇజ్రాయెలీలు మరణించారు. ట్రంప్ ప్రకటన అనంతరం.. కాల్పుల విరమణను అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. అటు యుద్ధాన్ని ఆపేసినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. 'కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. దానిని దయచేసి ఉల్లంఘించకండి' అంటూ ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేశారు. ఆ వెంటనే ట్రంప్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని నెతన్యాహు ప్రకటించారు. ఉల్లంఘన జరిగితే ప్రతీకార చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం అన్ని యుద్ధ లక్ష్యాలను సాధించిందని భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీకి తెలిపారు. శనివారం తాము జరిపిన దాడులు ఇజ్రాయెల్‌కు ఉపయోగపడ్డాయని, దీంతో ఆ దేశం కాల్పుల విరమణకు అంగీకరించిందని శ్వేతసౌధం ప్రకటించింది. ఖతార్ ప్రభుత్వం మధ్యవర్తిత్వం వహించిందని వివరించింది.

కాల్పుల విరమణపై ట్రంప్ ప్రకటన, దానిని ఉల్లంఘించిందన్న ఇజ్రాయెల్ ఆరోపణలపై ఇరాన్ స్పందించలేదు. చర్చల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ భాగమయ్యారా లేదా అనేది తెలియలేదు. అయితే అంతకుముందే దాడులను నిలిపేసేందుకు సిద్ధమవుతున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. ఇరాన్ కాలమానం ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు ఇజ్రాయెల్ కాల్పుల విరమణను అమల్లోకి తీసుకొచ్చిందని వెల్లడించారు.

### డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం

కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ ఇరుదేశాలు పరస్పరం దాడులు చేసుకోవడాన్ని డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇరాన్, ఇజ్రాయెల్‌లు కాల్పుల విరమణను ఉల్లంఘించాయని విమర్శించారు. 'ఆ బాంబులను వేయొద్దు. అలా చేస్తే అది తీవ్ర ఉల్లంఘనే. మీ పైలట్లను తక్షణమే వెనక్కి రప్పించండి' అని ఇజ్రాయెల్‌ను ట్రంప్ హెచ్చరించారు.

ఇరాన్ మళ్లీ అణ్వాయుధాల జోలికి వెళ్తే తీవ్ర పరిణామాలుంటాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హెచ్చరించారు. ఇరాన్‌కు అణ్వాయుధాలు అందకుండా చేయడంలో అమెరికా నిబద్ధతను చాటుకున్నామని తెలిపారు. ఖతార్, ఇరాక్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేసిందని భారత్‌లోని ఇరాన్ రాయబారి ఇరాజ్ ఎలాహి తెలిపారు. ఇలా ప్రపంచంలోని ఏ దేశమూ అమెరికా సైనిక స్థావరాలపై దాడి చేసే ధైర్యం చేయలేదని, తాము చేశామని పేర్కొన్నారు. అమెరికా ఇంకోసారి ఇరాన్‌పై దాడి చేయడానికి ప్రయత్నిస్తే.. ప్రతి దాడి చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు.

### ఇరాక్‌లో రాడార్ వ్యవస్థల ధ్వంసం

ఇరాక్‌లోని సైనిక స్థావరాలపై సోమవారం రాత్రి డ్రోన్లతో ఇరాన్ దాడులు చేసింది. ఇందులో కొన్ని అమెరికా స్థావరాలున్నాయి. ఈ విషయాన్ని ఇరాక్‌తోపాటు అమెరికా మంగళవారం ధ్రువీకరించింది. ఉత్తర బాగ్దాద్‌లోని క్యాంప్ తాజీలో, ధికర్ ప్రావిన్సులోని ఇమామ్ అలీ స్థావరంలో రాడార్ వ్యవస్థలను ఇరాన్ ధ్వంసం చేసిందని ఇరాక్ సైన్యం అధికార ప్రతినిధి సబా అల్-నామన్ తెలిపారు. మిగిలిన చోట్ల దాడులను అడ్డుకున్నామని వెల్లడించారు. పశ్చిమ ఇరాక్‌లోని అయిన్ అల్-అసద్, బాగ్దాద్ విమానాశ్రయానికి సమీపంలోని మరో స్థావరంపై దాడులను అడ్డుకున్నామని అమెరికా సీనియర్ సైనికాధికారి ఒకరు తెలిపారు.

తమపై ఇరాన్ 19 క్షిపణులను ప్రయోగించిందని ఖతార్ మేజర్ జనరల్ షాయెక్ అల్ హజ్రీ మంగళవారం తెలిపారు. ట్రంప్ మాత్రం.. 14 క్షిపణులతో ఇరాన్ దాడులు చేసిందని, 13 క్షిపణులను అడ్డుకున్నామని, ప్రమాదం లేకపోవడంతో ఒక దానిని వదిలేశామని తెలిపారు. దాడుల నేపథ్యంలో తమ దేశంలో ఉన్న ఇరాన్ దౌత్యవేత్తకు ఖతార్ సమన్లు జారీ చేసింది. దాడులు అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనేనని ఆయనకు స్పష్టం చేసింది.

### విమానాల పునరుద్ధరణ

సోమవారం రాత్రి గగన తలాలను మూసివేసిన గల్ఫ్ దేశాలు మంగళవారం ఉదయానికి పునరుద్ధరించాయి. ఖతార్ నుంచి విమానాలను పునరుద్ధరించారు.

### ఇరు దేశాలకూ భారీ నష్టమే..

12 రోజులపాటు జరిగిన ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంలో రెండు దేశాలకూ భారీ నష్టం జరిగింది. ఇరాన్ దాడిలో 24 మంది ఇజ్రాయెలీలు మరణించగా.. 1,000 మందికిపైగా గాయపడ్డారు. ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 974 మంది ఇరానియన్లు మరణించగా.. 3,458 మంది గాయపడ్డారు.

యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో ఉన్న 250 మంది తమ దేశీయులను అమెరికా తరలించింది. ఇజ్రాయెల్‌లో 7,00,000 మంది అమెరికన్లున్నారు. వారిలో కొంత మందికి ద్వంద్వ పౌరసత్వం ఉంది.

### విరమణ కొనసాగుతుందని ఆశిస్తున్నాం: రష్యా

కాల్పుల విరమణను రష్యా స్వాగతించింది. ఇది సుస్థిరంగా కొనసాగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. తాము తొలి నుంచీ శాంతినే కోరుకుంటున్నామని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వ్యాఖ్యానించారు.



## బనకచర్లపై ఎక్కడైనా చర్చకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఓ ప్రకటన విడుదల చేశారు. 'స్థానిక ఎన్నికల్లో గెలుపుపై భరోసా లేకనే విధి లేని పరిస్థితుల్లో రైతుభరోసా వేసి తానే ఛాంపియన్ అని రేవంత్‌రెడ్డి చెబితే ఎవరు నమ్ముతారు? ఎన్నికల్లో ఇష్టారాజ్యంగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడం లేదు. దీనిపై ప్రజల్లో వ్యతిరేకత వస్తుండడంతో రేవంత్‌రెడ్డి అబద్ధాలతో రోజులు నెట్టుకొస్తున్నారు. రూ.లక్ష కోట్లు కూడా ఖర్చు కాని కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని అంటుంటే ప్రపంచం నవ్వుతోంది. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ఎడారిగా మారితే ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే రాష్ట్రం మొదటి స్థానంలో ఎందుకు ఉంటుంది?

రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ధాన్యం ఉత్పత్తి పెరగడానికి ఒక్క చెక్‌డ్యామ్ కట్టారా? ఒక్క కాలువ తవ్వారా? కేసీఆర్.. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చారు. రూ.2లక్షల కోట్లు ఖర్చు పెట్టి 44 లక్షల ఎకరాలకు సాగునీరు అందించారు. అందుకే ధాన్యం ఉత్పత్తి 3 కోట్ల టన్నులకు చేరింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఏ వేదిక మీదైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. రేవంత్ చేస్తున్న ద్రోహాన్ని గణాంకాలతో సహా నిరూపించి తెలంగాణకు చేస్తున్న మోసాన్ని బట్టబయలు చేస్తాం. మేడిగడ్డలో కుంగిన రెండు పిల్లర్లకు మరమ్మతులు చేయని మీరు ఇప్పుడు అన్నారం, సుందిళ్ల కూడా కూలాయని అంటున్నారు. ఇది సబబేనా? 30లక్షల మంది కౌలు రైతులకు ఇస్తానన్న రైతుభరోసాపై సీఎం మాట్లాడాలి. రేవంత్‌రెడ్డికి నీతి, నిజాయతీ ఉంటే రూ.1,200 కోట్ల బోనస్ బకాయిలను జమ చేయాలి. రైతులను కన్నీళ్లు పెట్టించినందుకు విజయోత్సవాలు కాదు..క్షమాపణలు చెప్పాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## భూముల హక్కులు, పత్రాల ప్రామాణికతను హైకోర్టులు తేల్చలేవు

(మొదటి పేజీ తరువాయి)

పెర్షద్‌కు వారసులమంటూ కొంత మంది పిటిషన్‌లు దాఖలు చేశారు. హక్కులకు సంబంధించిన వివాదం ఉన్నప్పటికీ.. తమ పూర్వీకుల నుంచి కొనుగోలు చేశామంటూ రియల్ ఎస్టేట్ సంస్థ ప్రిస్టేజ్ ఎస్టేట్స్‌తో వారు చేసుకున్న పవర్ ఆఫ్ అటార్నీ సహా అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతూ పలు పిటిషన్‌లు దాఖలయ్యాయి. వాటిపై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి సుదీర్ఘ విచారణ చేపట్టి ఇటీవల తీర్పు వెలువరించారు. 'అసలు రికార్డులే కనిపించనపుడు.. భూమికి అసలైన యజమాని ఎవరు, ఆ ఆస్తి ఎలా దక్కింది, ఈ పత్రాలు వాస్తవమైనవేనా లేదా సృష్టించినవా అన్న అంశాలన్నీ ఈ పిటిషన్లలో ఇమిడి ఉన్నాయి. ఇలాంటివన్నీ సివిల్ సూట్ ద్వారా సివిల్ కోర్టులు తేల్చగలవు తప్ప..హైకోర్టు విచక్షణాధికార పరిధి అధికరణ 226 కింద తేల్చలేం. ఆస్తి హక్కులకు సంబంధించిన వివాదాలను తేల్చాల్సింది సివిల్ కోర్టులు మాత్రమేనని సుప్రీం కోర్టు తరచూ చెబుతూ వస్తోంది. అధికరణ 226 కింద అధికార పరిధిని వినియోగించడంలో స్వీయ పరిమితులు ఉంటాయని పలు తీర్పులు స్పష్టం చేశాయి. పత్రాల ఉనికి, వాస్తవికత, ప్రామాణికత, చెల్లుబాటుకు సంబంధించిన తీవ్రమైన వివాదాలున్నపుడు పిటిషన్లను అనుమతించడంలో హైకోర్టులు నియంత్రణ పాటించాల్సి ఉంది' అని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. 2025లో నివాస భవనం/అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుమతి మంజూరు చేసినప్పటికీ.. వివాద పరిష్కారంపై అది ఎలాంటి ప్రభావం చూపదని..ప్రైవేటు, పట్టా భూములకు ఎన్వోసీ జారీచేసే అధికారం ప్రభుత్వానికి లేదంటూ చిత్తూరు జిల్లా కలెక్టర్ వర్సెస్ నక్కా జయలక్ష్మమ్మ కేసులో హైకోర్టు ఇప్పటికే తీర్పు వెలువరించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇరుపక్షాలు సివిల్ కోర్టును ఆశ్రయించి హక్కులు తేల్చుకోవాలని పేర్కొంటూ..పిటిషన్‌లను కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. తీర్పులో పేర్కొన్న అంశాలు పిటిషన్ పరిష్కారం కోసం పేర్కొన్నవేతప్ప..వాటిని పార్టీలు ప్రామాణికంగా తీసుకోరాదని తేల్చి చెప్పారు.

## ఎన్నికలను ఎదుర్కోలేకే ఫోన్ ట్యాపింగ్

(మొదటి పేజీ తరువాయి)

ట్యాపింగ్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావస్తోంది. భారాస, కాంగ్రెస్ లాలూచీ పడకపోతే విచారణ నివేదికలు ఎందుకు బయటపెట్టడం లేదో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వానికి విచారణ చేతకాకపోతే సీబీఐకి అప్పగించాలి' అని ఈటల పేర్కొన్నారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, కొంపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు పెద్దబుద్ధుల సతీష్‌సాగర్ కూడా సిట్ విచారణకు హాజరయ్యారు. ఎన్నికల సమయంలో తన రెండు ఫోన్లు ట్యాపింగ్‌కు గురైనట్లు సిట్ అధికారులు చెప్పారని ప్రేమేందర్‌రెడ్డి వెల్లడించారు. దేశ రక్షణ, భద్రత కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయం కోసం వాడుకున్నారని మండిపడ్డారు. కాగా ఈటల భారాస నుంచి భాజపాలో చేరిన సమయంలోనే సతీష్ కూడా చేరారు.

## అన్నీ ఎగ్గొట్టి.. పండగ చేసుకోమంటారా?

(మొదటి పేజీ తరువాయి)

రైతు ఏ కారణంతో మరణించినా ఆ కుటుంబాలకు రూ.5లక్షల రైతుబీమాతో ధీమానివ్వాలి. రైతుభరోసాను ఎగ్గొట్టి, రైతుబీమా పక్కన పెట్టి, రుణమాఫీ తుంగలో తొక్కి, సన్నవడ్ల బోనస్‌కు సున్నం పెట్టి, కల్లాల్లో ధాన్యం కొనకుండా కన్నీళ్లు పెట్టించి రైతులను పండగ చేసుకోమంటారా?' అని కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతులను నమ్మించి మోసం చేసినందుకు సంబరాలు చేసుకోవాలా అని మాజీ మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు.

## మూడు లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

ఖాతాలో నిధులు జమచేస్తున్నాం. పలుచోట్ల మొండి గోడలతో ఉన్న ఈ ఇళ్లను పూర్తి చేయడానికి గుత్తేదారు ముందుకు రాకపోతే లబ్ధిదారులే పూర్తి చేసుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుంది. జీహెచ్ఎంసీ, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల అధికారులు రెండు పడకల గదుల ఇళ్లపై ప్రత్యేక దృష్టిసారించాలి" అని పొంగులేటి దిశానిర్దేశం చేశారు.

## తెలంగాణ క్యాడర్‌కు ఆమ్రపాలి: క్యాట్ తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలంటూ కేంద్రం, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి రాష్ట్ర విభజన నేపథ్యంలో ఏపీ క్యాడర్‌కు కేటాయిస్తూ కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై క్యాట్ జ్యుడిషియల్ సభ్యురాలు లతా బస్వరాజ్ పట్టే, పరిపాలనా సభ్యురాలు వరుణ్ సింధు కుల్‌కౌముదిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టి తీర్పు వెలువరించింది. ప్రత్యూష్ సిన్హా కమిటీ మార్గదర్శకాలను కొందరు అధికారులకు కఠినంగా అమలు చేస్తూ... మరికొందరికి సడలింపు ఇవ్వడాన్ని క్యాట్ తప్పుబట్టింది. ప్రత్యూష్ సిన్హా కమిటీ మార్గదర్శకాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, అందులో పరస్పర బదిలీకి సంబంధించి ఒక్కొక్కరికి ఒక్కోలా అమలు చేయడం సరికాదన్న ఆమ్రపాలి వాదనతో ఏకీభవించింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ కేంద్రం జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేస్తూ తెలంగాణకు కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది.



## దమ్మైగూడ కొత్త కమిషనర్ వెంకట్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన

- దమ్మైగూడ మున్సిపల్ ప్రెసిడెంట్ ముప్పరామారావు,మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్

**దమ్మాయిగూడ ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్)**

దమ్మైగూడ మున్సిపల్ ఆఫీస్ లో కొత్తగా కమిషనర్ గా ఛార్జ్ తీసుకున్నటువంటి వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సాధనంగా ఆహ్వానం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేసిన దమ్మైగూడ మున్సిపల్ ప్రెసిడెంట్ ముప్పరామారావు,మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్, 6 వార్డ్ మాజీ కౌన్సిలర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మి రెడ్డి, ఈగ రాజు, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం.



## సీజనల్ వ్యాధుల పై మెడికల్ క్యాంప్, అవగాహన సదస్సు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**

**ఖానాపురం జూన్ 24 ప్రజా తీర్పు:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆదేశానుసార%శీ ధర్మరావుపేటలో వైద్య శిబిరము డాక్టర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్నీ డిప్యూటీ డెమో అనిల్ కుమార్ పరిశీలించి అవగాహన కల్పించినారు. సీజన్కు అనుకూలంగా సంక్రమిత వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, రక్త విరేచనాలు, జ్వరం మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలుషితము గాని ఆహారము, నీరు తీసుకోవాలని తెలిపినారు. దోమలు పుట్టకుండా, పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురికాకుండా ఉండాలని తెలిపారు. గ్రామంలో డెంగీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి ఇంటికి వెళ్లి డాక్టర్ సహాయముతో తగిన చికిత్సలు అందించి, గ్రామములో గ్రామ పంచాయితీ సెక్రెటరీ, సిబ్బంది సహాయముతో ఇండోర్ స్ప్రే, అవుట్ డోర్ స్ప్రే పరిశీలించడం జరిగినది. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వైద్య సిబ్బందికి తెలిపి,వారి సహాయం ద్వారా తగిన పరీక్షలు, చికిత్సలు తీసుకొని ఆరోగ్యవంతమైన జీవితము గడపాలని కోరినారు. వైద్య ఆరోగ్యశాఖ వివిధ శాఖల సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ అవసరమున్న వారికి తగిన సేవలందిస్తున్నమాని తెలిపినారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సునీత, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ , సిహెచ్ఓ రాజయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, గ్రామపంచాయతీ సెక్రెటరీ అనిత, ఆరోగ్య పర్యవేక్షకులు దామోదర్ రెడ్డి ,ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్,కనక లక్ష్మీ,సుజాత, ఆశ కార్యకర్తలు సుజాత,చిట్టి, పద్మ,పవిత్ర , గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ప్రజా తీర్పు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట,జూన్ 24**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఎస్ఐ. రమాకాంత్ మాదకద్రవ్యాల నివారణపై, వాటి వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. "నషా ముక్త్ భారత్ అభియాన్"తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విద్యార్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధ్యాపకులకు సూచించారు .సమాజ వినాశనానికి దారి తీసే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు.

## తాటి చెట్లను నరికివేత ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు



**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, ఎల్లారెడ్డిపేట జూన్ 24**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామ చివర్లో 11 మంది వ్యక్తులు తాటి చెట్లను నరకాలని ఆ గ్రామ గౌడ కులస్తులు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు. గౌడ కులస్తుల వివరాల ప్రకారం మా జీవన పది అయినటువంటి తాటి,ఈత చెట్టు నుంచి వచ్చే కల్లు గీసుకొని బ్రతికే మేము మా గ్రామానికి చెందిన రమావత్ మోహన్, బిఖ్య,గుండ్య, ఈరు, పెద్ద నాంపల్లి, లచ్చయ్య, దేవయ్య, సత్తయ్య, వీరితోపాటు మా కులానికి చెందిన చెట్కూరి సత్తయ్య, చెక్కురి నారాయణ, సల్లూరి రవీందర్ లు తాటి చెట్లను నరికి వేశారు. దీంతో మేము ఉపాధి కోల్పోయామని ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సిఐ కి ఫిర్యాదు. ఫిర్యాదు స్వీకరించిన సీఐ సానుకూలంగా స్పందించి విచారణ జరిపించి తాటి చెట్లు నరికిన వారి పైన శాఖ పరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని గౌడ కులస్తులకు హామీ ఇచ్చారు.

# గ్రామాలలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించి ఎస్సి, ఎస్టీల సమస్యలను పరిష్కరించాలి

**రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి (జూన్ 25)**



గ్రామాలలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించి ఎస్సి, ఎస్టీల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి కొరకు రూపొందించిన చట్టాలు, సంక్షేమ పథకాలు గురించి సంపూర్ణ అవగాహనను అధికారులు కల్పించాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సి, ఎస్టీ ల్యాండ్ మరియు అట్రాసిటీస్ కేసులపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల మరియు తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులలు, అధికారులు, ఎస్సి, ఎస్టీ సంఘాల సభ్యులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు మొదటగా జిల్లాలో నమోదైన కేసులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు అవసరమైన కేసుల వివరాల నివేధికను అందించాలని పోలీస్ అధికారులను కోరారు. జూలై నెలాఖరులోగా పెండింగ్ లో ఎస్సి, ఎస్టీ లకు సంబంధించిన కేసులను పరిష్కరించాలని, ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డెను మరియు ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిఎంసి సమావేశాన్ని నిర్వహించి ఎస్సి, ఎస్టీ ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, విదేశీవద్య, రాజీవ్ యువశక్తి వంటి పథకాలను గురించి తెలియజేయండంతో పాటు చట్టాలు మరియు సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ ఎస్సి, ఎస్టీలను చైతన్య పరచాలన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను గ్రామంలోని చావడి, గ్రామపంచాయితి లేదా ప్రధాన కేంద్రంలో అన్ని కులాలను బాగస్వాములను చేసి శాఖపరమైన అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో కొత్త డివిఎంసి కొత్త సభ్యుల ఎన్నికను గురించి జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల గడ్డం వివేక్ గారి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనె సభ్యుల ఎన్నికకు సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా ఆదేశాలు జారీ చేయించడం జరుగుతుందని హామిఇచ్చారు. నెలలో ఒకసారి నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి క్రిందిస్థాయి సిబ్బంది కాకుండా నేరుగా తహసీల్దార్, ఎస్ఐ లు మరియు సంబంధిత శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని, ఈ దిశగా అధికారులకు కలెక్టర్, సిపీ లు తగు ఆదేశాలను జారీ చేయాలని ఆదేశించారు. ఎడాదికి సంబంధించిన సివిల్ రైట్ డే కార్యక్రమానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయడం ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనే అవకాశాలు ఉంటాయన్నారు. జిల్లాలో బెస్ట్అవలేబుల్ స్కూళ్లకు సంబంధించి నిధుల అమలులో జాప్యం లేకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని, స్కూల్ లలో విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, బుక్స్ అందించడంలో ఆలస్యం కాకుండా మరియు పిల్లలకు ఎలాంటి బేషజాలు లేకుండా చూడడంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి బెస్ట్ అవలేబ్ స్కూల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారానికి తగు ఆదేశాలను జారీ చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు 2 సెట్ల యూనిఫాం లను ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు ఒకటి మాత్రమే ఇవ్వగ, త్వరలో రెండవ యూనిఫాంకూడా అందించేలా చర్యలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో పదవ తరగతిలో 91.92 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు డిఈఓ ను, టీచర్లను అభినందించారు. ఎస్సీ/ఎస్టీ ల భూములు అన్యాక్రాంతం అవుతున్నట్లు గతంలోనే అధికారులకు తెలియజేయడం జరిగిందని, దానిపై అధికారులు విచారణ చేపట్టి సమగ్ర నివేదికను అందించాలని. ఎస్సీ/ ఎస్టీ లపై దాడులు చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని. సిద్దిపేట లో బంజారా భవన్ కొరకు నెలాఖరులోగా అనువైన స్థలాన్ని గుర్తించి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఎస్సీ/ఎస్టీ లబ్ధిదారుల వివరాలు కమిషన్ కు అందజేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీల ప్రాంతాల్లోనే ఉపయోగించాలని, కాంట్రాక్ట్ పనులలో ఎస్సీ ఎస్టీలకు వారి వాటాల ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఎస్సీ ఎస్టీలకు వారి రిజర్వేషన్ ప్రకారం వాటా కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామన్నారు. హరిజన అనే పదాన్ని నిషేదించినందున హరిజనవాడ లకు బదులుగా దళితవాడలుగా మార్చేందుకు ప్రభుత్వం సృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమానికి హాజరైన పలువురు పలు కేసులు, సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సిపి అనురాద ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, లీలాదేవి, జిల్లా శంకర్, రెణికుంట్ల ప్రవీణ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అగ్రవాల్, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవోలు, డీఎస్పీ లు, ఆయాశాఖల అధికారులు ఎస్సి, ఎస్టి సంఘాల ప్రతినిదులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి. బీడీ ఎస్ ఎఫ్

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, (జూన్ 25)**



సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ లకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై నిర్వహించిన సదస్సులో తెలంగాణ ఎస్సీ ,ఎస్టీ ఎఫ్ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది.లి ఈ సందర్భంగా( బీ డీ ఎస్ ఎఫ్) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బెట ఆనంద్ మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్టీ హాస్టల్లో అద్దె భవనాల్లో కొనసాగుతా ఉన్నాయని. దూల్మిట్ట,కొండపాక, చేర్యాల ,మద్దూర్ ,సిద్దిపేట గర్ల్స్, హాస్టల్ వంటి అనేక హాస్టల్లో అద్దె భావనాల్లోనే కొనసాగుతా ఉన్నాయని వెంటనే వారికి సొంతభవనాలు మంజూరు చేయాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి మేస్ , కాస్మోటిక్ చార్జీలు మార్చి , ఏప్రిల్ పెండింగ్ లో ఉన్నాయని అదేవిధంగా జిల్లావ్యాప్తంగా అన్ని హాస్టల్లో వెంటనే వైట్ వాస్ ,ఫ్యాన్సు ,ట్యూబ్ లైట్స్, బాత్రూం ప్రిపేర్ ,కరెంటు మరుగుదొడ్లు ,చాలా రిపేర్లు ఉన్నాయని అదేవిధంగా కొన్ని హాస్టల్లో వర్కర్స్ కొరత ఉందని కొత్త హాస్టల్స్ ఓపెన్ అయినవి జగదేకపూర్,మద్దూర్, దూల్మిట్ట ,కొత్త వార్డెన్స్ తో ఓపెన్ అయినాయి కానీ హాస్టల్లో అనేక సమస్యలు నెలకొన్నవి అని అన్నారు ఇవన్నీ సమస్యలు ఉండగా ఎస్సీ, ఎస్టీ మధ్యతరగతి విద్యార్థులు ఏ విధంగా చదువుకుంటారని ప్రశ్నించారు కాబట్టి వెంటనే ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని లేనిపక్షంలో (బి డి ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజు, రమేష్ ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అందరూ పరిశుభ్రతను పాటించండి

- కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ
- గౌతమ్ నగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ అవగాహనా కారిక్రమం



**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-**

మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉంట్టామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ అన్నారు వర్షాకాలం ముందస్తు చర్యల్లో భాగంగా మల్కాజ్గిరి శానిటేషన్ ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ లో మల్లికార్జున నగర్ నుండి ఈస్ట్ ఐఎన్ నగర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో సంభవించే వ్యాధులను తరిమికొట్టడానికి ప్రతి ఒక్కరూ శుభ్రత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఇంటి ముందుకు వచ్చే చెత్త రిక్షాలలో చెత్త వ్యర్ధాలను వేయాలని రోడ్లపై మరియు ఉపరణాలలో పెద్దలను వేయవద్దని అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తవేధాలు వేస్తే జరిమానా తప్పదని శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, స్థానిక నాయకులు మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నూతన ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభం



**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 24**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ గారి మరియు బెల్లంపల్లి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు గారి ఆదేశాల మేరకు కన్నెపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాయంలో నూతన ఇంటర్మీడియట్ తరగతులను ప్రారంభించి మరియు విధ్యార్ధినులకు పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్స్ అందజేసిన మండల విద్యా అధికారి రాము మరియు కాంగ్రెస్ పార్టీ కన్నెపల్లి మండల అధ్యక్షుడు పప్పుల రామాంజనేయ యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్ ఎస్ ఒ పద్మ మాజీ కో ఆప్షన్ మెంబర్ అంకూస్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గురుండ్ల సాయి మాజీ ఉపసర్పంచ్లు వెంకటేష్ సుధీర్, ఈ కార్య క్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కొత్తకొండ సంతోష్,ప్రశాంత్,అభిలాష్, వికాస్ మరియు పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు..

## సెయింట్ అన్నీస్ స్కూల్ వద్ద ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధర్నా





- St . అన్నీస్ St . ఆన్స్ గా బోర్డు పెట్టి విద్యార్థుల తల్లితండ్రులను దోచుకుంటున్న వైనం
- సెయింట్ అన్నీస్ స్కూల్ ని సీజ్ చేసిన ఎంఇఓ బాపిరెడ్డి

**కాప్రా సర్కిల్ ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-**

అనుమతులు లేకుండా స్కూల్ నడుపుతున్న సెయింట్ అన్నీస్ స్కూల్ వద్ద ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధర్నా నిర్వహించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న స్కూల్ నీ వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఎట్టకేలకు సెయింట్ అన్నీస్ స్కూల్ ను మంగళవారం కాప్రా ఎంఈఓ బాపిరెడ్డి సీజ్ చేసారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తో పాటు కార్పొరేటర్లు స్కూలు ఎదుట సుమారు రెండు గంటల ధర్నా చేశారు. పోలీసుల జోక్యంతో స్కూల్ లో ఇరువర్గాల మధ్య జరిగిన చర్చలతో తోపాటు జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారితో ఫోన్ లో మాట్లాడి స్కూలు సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఆందోళన విరమించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి ,కార్పొరేటర్ ప్రభుదాస్ ,సాయి జెన్ శేఖర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

- ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందిద్దాం :
- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్.
- మాదక ద్రవ్యల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహనా

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 24**




గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఒక మంచి ఉదేశ్యంతో మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో బాగంగా ఈరోజు మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్ ముఖ్య అతిదిగా పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతిలోనే ఉంది అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సీపీ గారు సూచించారు. గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యం గా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దు. గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. ఈరోజు ఇక్కడ తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఎక్కువ సమయం స్కూల్స్, హాస్టల్ లలో ఉంటారు కావున ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూన్న వారిపై కేసులు నమోదు చేశాం అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారుల తో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారులి అనంతరం మేము డ్రగ్స్ తీసుకోము, బంధుమిత్రులు, చుట్టుపక్కల వారు, స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తాం " అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, బీమారం ఎస్ఐ శ్వేతా, శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, సిసి హరీష్, కస్తూర్బా ప్రిన్సిపాల్. ఫణి బాల, సాంఘిక సంక్షేమ ప్రిన్సిపాల్. కోలా నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ కోటపల్లి ప్రిన్సిపాల్ బి. రమేష్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, నార్కోటిక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.



## అతిసార వ్యాది, నియంత్రణ పై అవగాహన కార్యక్రమం

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జోన్ :24: మంగళవారం:**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, హుజురాబాద్ డిప్యూటీ ఉపవైద్యాధికారి డాక్టర్ చందు. ఆదేశాల మేరకు మంగళవారం రోజున, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట పట్టణ పరిధిలోని, జమ్మికుంట -(1) కొత్తపల్లి ఆరోగ్య ఉప కేంద్రం పరిదిలలోని అంగన్వాడీ కేంద్రములలో , పాఠశాలలోని ,పిల్లలకి, విద్యార్థులకు అతి సార వ్యాది నిరోధక ,అవగాహన కార్యక్రమము. డాక్టర్ చందన,డాక్టర్ ఫర్హానుద్దీన్ అధ్యర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థి గా జమ్మికుంట మండల విద్యాధికారిణి హేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్ మాట్లాడుతూ... వర్షా కాలం ప్రారంభమైనందున కలుషిత త్రాగు నీరు , అపరి శుభ్రత వాతావరణం వల్ల డ యేరియా , ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువల్ల.( 5) సంవత్సరాలలోపు పిల్లలందరికి, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో , పట్టణ పరిధిలో ఆశకార్యకర్తలు, సిస్టర్స్, ఇంటింటి సర్వే చేస్తూ..( 5) సంవత్సరాల లోపు పిల్లలను గుర్తిస్తూ, వారికి ఓ. ఆర్. యస్ పాకెట్స్ , జింకు మాత్రలను ముందస్తు చర్యలోభాగంగా ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఈ స్టాప్ డ యేరియా క్యాంపెయిన్ ప్రోగ్రాం వచ్చేనెల (31).వ తేది వరకు జరుగుతుంది. డ యేరియా వ్యాది లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, క్లుప్తంగా వివరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సీజనల్ వ్యాధులు వ్యాపించు విధానం, తీసుకోవలసిన, జాగ్రత్తల గురించి వివరించారు .చేతుల పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత, రకాల గురించి పిల్లలకి, విద్యార్థులకు డెమోన్స్ట్రేషన్ చేసి చూపించారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తో పాటు, ప్రతి ఒక్కరూ, కాలనుగుణ వ్యాధుల గూర్చి.తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో మండల విద్యాధికారిణి హేమలత, డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్ , హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, రత్నకుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఐ .సి. డి .యస్ సూపర్ వైజర్ శిరీష, %ూా.చీ.వీ%.లు.రాధ, వాణిశ్రీ, ,అంగన్వాడీ టీచర్స్ మల్లికా, కవిత, రమ, పాఠశాలల ప్రధానోపాస్యాయులు జరినా. అంజ్, జ్యోతి, మనూజ, ఆశకార్యకర్తలు, సునీత, సుజాత, జయలక్ష్మి, పాఠశాలల ఉపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాదులో ఎమ్మెల్యే వినోద్ ను మంత్రి వివేకును కలిసిన బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 24**

హైదరాబాదులోని బంజారాహిల్స్ లో గౌరవ గడ్డం వినోద్ ఎమ్మెల్యే, బెల్లంపల్లి) గారిని ముచ్చర్ల మల్లయ్య పట్టణ అధ్యక్షుడు,బెల్లంపల్లి బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డలలోని ఇంద్రమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాస్ పథకాల గురించి అలాగే రానున్న వర్షాకాలం దృశ్య ముందస్తు నివారణకై పట్టణంలోని పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది. ఆ తర్వాత ఎమ్మెల్యే గడ్డం వినోద్ గారి ఆదేశానుసారం గడ్డం వివేక్ కార్మిక శాక ,మైనింగ్ శాఖ మంత్రివర్యులు గారి ని కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన మేకల శ్రీనివాస్ %ూజ% సెల్ జిల్లా నాయకులు), బండి రాము కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షులు రామగిరి శ్రీనివాస్ (%ూజ జవశ్రీశ్రీ% నాయకులు గొడుగు రఘు ఓబీసీ సెల్ నాయ కులు కల్లూరి మల్లేష్ సీనియర్ నాయకులు

## దళిత మహిళ వృద్ధురాలు కొత్తూరు పోసమ్మ పై దాడి

- చేసిన తొంగల సత్తమ్మ.తొంగల కృష్ణ తొంగల మల్లేష్ గార్ల పైన %ూజ ూ% అట్రాసిటీ కేసు పెట్టి దుండగులను కఠినంగాలి శిక్షించాలి.
- మాదిగ హక్కుల దండోరా %వీంణ



**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 24**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి గత 50 సంవత్సరాలుగా కొత్తురి పోసమ్మ అనే దళిత %ూజ% మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒక వృద్ధ మహిళా తన భూమి సర్వే నంబర్ 87 కన్నాల గ్రామ శివారు లో గల తన భూమి లో గత 2 రెండు రోజుల నుండి పత్తి విత్తనాలు వేస్తున్న సమయంలో తేది.20 06.2025 నాడు ఉదయం సమయం అందాదా 11 గంటల సమయంలో. తొంగల మల్లేష్.అతని భార్య తొంగల సత్తమ్మ.వారి కుమారుడు తొంగల కృష్ణ గార్లు నా భూమి మీదకు వచ్చి భూమి నాది ఈ భూమిలోకి నువ్వెందుకు వచ్చావే మాదిగ లాంజ అని మన నానా భూతుల తిడుతూ దాడి చేయడానికి ప్రయత్నించాడన్ని మాదిగ హక్కుల దండోరా %వీంణ% ఖండిస్తుంది . ఈ భూమి నాది నేను గత 50 సంవత్సరాల నుండి చేసుకుంటున్నాను.మీరెందుకు వస్తున్నారు అని అనగా గొడవ చేసి వెళ్ళిపోయారు. మళ్ళీ తేది 21.06.25 నాడు యదావిధిగా విత్తనాలు వేస్తున్న సమయంలో మళ్ళీ తొంగల.మల్లేష్ గారి భార్య తొంగల. సత్తమ్మ వారి కుమారుడు తొంగల కృష్ణ గార్లు వచ్చి కులం పేరుతో మాదిగ లంజాదాన నీకు సిగ్గులేదా అని నానా భుతులు తిడుతూ వృద్ధ దళిత మహిళ పోసమ్మా మీద విచక్షణ రహితంగా రక్తాలు కారేలా దాడి చేసి జాకెట్ చించి చంపే ప్రయత్నం చేసిన తొంగల. మల్లేష్. తొంగల సత్తెమ్మ. తొంగల కృష్ణ ల పైన %ూజ ూ% అట్రాసిటీ కేసులతో పాటు హత్య యత్నం కేసు. పెట్టి కఠినంగా శిక్షించాలని మాదిగ హక్కుల దండోరా డిమాండ్ చేస్తుంది ఈ దేశంలో రాష్ట్రంలో దళిత బలహీన అణగారిన వర్గాల పైన నిరంతరం దాడులు జరుగుతున్నాయి. మహిళలను మానభంగాలు చేస్తూ హత్యలు చేస్తున్నారు.కొన్ని. చోట్ల గుడిలోకి కూడా రానివ్వడం లేదు. గుడిలోకి వెళిత మా పైన దాడులు చేయడం .గ్రామ బహిష్కరణ చేయడం జరుగుతున్నాయి రాష్ట్రంలో దేశంలో ఎంత ఘోరమైన దురాగతాలు జరుగుతున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిన్నకుండి పోవడం చాలా బాధాకరం అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మా దళిత అణగారిన పీడిత వర్గాల కోసం కఠిన తరమైన చట్టాలను రూపొందించి వెంటనే శిక్షలు పడేలా చేయాలని మాదిగ హక్కుల దండోరా %వీంణ% డిమాండ్ చేసింది అన్నారు అలాగే ఈ విషయమై తొందరలోనే %ూజ ూ% కమిషన్ ఛైర్మన్ గారికి మరియు మానవ హక్కుల కమిషన్ గారిని కలుస్తాము అన్నారు ఈ కార్యక్రమంలో గంగారపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుషణపల్లి నారాయణ రాష్ట్ర సీనియర్ నాయకులు ఆకునూరి రాజ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇడిగిరాల ప్రసాద్ జిల్లా కార్యదర్శి గొగ్గర్ల శేఖర్ నియోజక వర్గ చెరికల ఇంచార్జి కలువల అనిల్ కుమార్ %మీూఖ% జిల్లా అధ్యక్షుడు దాసారపు తిరుపతి సీనియర్ నాయకులు బోగే రాజయ్య పట్టణ ఉపాధ్యక్షుడు వేముల మల్లేష్ పట్టణ కోశాధికారి తదితరాలు పాల్గొన్నారు



## తప్పిపోయిన బాలుడు అప్పగించిన పోలీసులు

- 24 గంటల్లో బాలుడిని పట్టుకున్న పోలీసులు
- బాలుడిని సి డబ్ల్యూ సి కి అప్పగించిన పోలీసులు
- సిబ్బందిని అభినందించిన సీఐ శ్రీనివాస్ గౌడ్

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ ఎల్లారెడ్డిపేట జూన్ 24**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సోమవారం మధ్యాహ్నం ఓ బాలుడు అదృశ్యం కాగా 24 గంటల్లో ఆ బాలుడిని వెతికి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది.మంగళవారం పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై రమాకాంత్,ప్రొబేషనరీ ఎస్సై లక్ష్మణ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ తాజుద్దీన్ (8) కు తల్లి,తండ్రి 2021 లో చనిపోయారు.వరసకు పెద్దమ్మ అయినటువంటి మొహమ్మద్ జాకిన్ అనే మహిళ తాజుద్దీన్ అనే బాలుడిని ఆలనా పాలన చూసుకుంటుంది. సిద్దిపేట జిల్లాకు చెందిన బాలుడి నానమ్మ ఎలాగైనా సరే ఈ బాలుని తన చేర్చుకునే ప్రయత్నంలో భాగంగా సోమవారం మద్యం ప్రభుత్వ పాఠశాలకు వెళ్తుండగా బాలుడిని తస్కరించింది. పెద్దమ్మ అయినటువంటి జకిన్ బాలుడు కనిపించకపోవడంతో ఎల్లారెడ్డిపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ రమాకాంత్ వెంటనే తన సిబ్బంది అయినటువంటి బాబాయి, రషీద్, సాయి విహార్, దినేష్ లను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు చుట్టుపక్క ప్రాంతాల నుండి ప్రజల ద్వారా సమాచారం సేకరించి సిద్దిపేటలో తన నానమ్మ వద్ద ఉన్న విషయాన్ని తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం బాలుడు ఉన్న స్థలానికి వెళ్లి బాలుడితోపాటు వారి నానమ్మను అదుపులోకి తీసుకొని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. అనంతరం సి డబ్ల్యూ సి అధికారులకు అప్పగించినట్లు పత్రిక సమావేశంలో తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి 24 గంటల్లో మిస్సింగ్ చేయించిన పోలీస్ సిబ్బందిని సీఐ శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే మండల ప్రజలకు సీఐ సూచిస్తూ ఎవరైనా తల్లిదండ్రులు మీ మీ పిల్లల్ని స్కూల్ కి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేవరకు గమనించి జాగ్రత్తలు సూచనలు పాటించాలని తెలిపారు.

# రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజును చేస్తున్న ప్రభుత్వం

**నెక్కొండ జూన్ 24 (ప్రజా తీర్పు)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పెండ్యాల హరిప్రసాద్ రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజును చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులూ దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ అనంతరం మాట్లాడుతూ రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పనిచేస్తుందన్నారు తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా సహాయం రైతులకు అందించడంతో పాటు రైతులకు రుణమాఫీ లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతూ రైతులకు పంట పెట్టుబడి కోసం ఆర్థిక సహాయం అందించడ%శీ% వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం.రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను ప్రోత్సహించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో నర్సంపేట కోర్టు



ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ఈదునూరి ప్రభాకర్ పలసం రాములు బుక్య మిట్టు బాదవత్ సూర్య బానోతు చిన్న ఇటికాల సంజీవ మెండ రవి తిరునాళ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారులి

## కాజీపేట ఏ.సీ.పీ. పింగళి ప్రశాంత్ రెడ్డి ని కలిసిన ప్రముఖులు....



**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్: 24: మంగళవారం:**

ఇటీవలికాలంలో ,నూతనంగా హన్మకొండ జిల్లా, కాజీపేట ఏ.సి.పి. గా బాధ్యతలు స్వీకరించిన పింగళి ప్రశాంత్ రెడ్డినీ, జమ్మికుంట ప్రాంతానికి చెందిన ప్రముఖులు మంగళవారం రోజున తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జమ్మికుంట ఇన్స్పెక్టర్ గా, విధులు నిర్వహించిన సమయంలో ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ, ప్రజల మన్ననలు పొందుతూ... గొప్ప మానవతవాదిగా పేరు, ప్రఖ్యాతలు సంపాదించారు. అదే సమయంలో జాతీయ భావాన్ని పెంపొందించడం కోసం ,నిత్య జన గణ మన అనే జాతీయ గీతం, మహత్తర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి, జమ్మికుంట ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా నిలిపారని,అదేవిదంగా కాజీపేట ఏ.సీ.పీ.గా ,ఈ ప్రాంత ప్రజలకు విశేష సేవలు అందిస్తూ... గొప్ప ఖ్యాతిని పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నర్సీని కేదారి,ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ అంబాల ప్రభాకర్ (ప్రభు),జగన్ తోపాటుతదితరులు పాల్గొన్నారు.



# 27న జరిగే ధర్నా విజయవంతం చేయండి

## డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 23)**

విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 27న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా విజయవంతం చేయాలని డిటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి కోరారు. డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిగురుమామిడి మండలంలో సభ్యత నమోదు కార్యక్రమం పాల్గొన్న తిరుపతి మాట్లాడుతూ ప్రాథమిక విద్యలో ప్రతి తరగతికి ఉపాధ్యాయుడు, ప్రతి 20 మంది ఒక ఉపాధ్యాయుని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శంకర్ మండల అధ్యక్షులు కరుణాకర్ ప్రధాన కార్యదర్శి ముని ప్రసాద్ జి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# విజయశాంతికి ,జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిలివేరు శ్రీకాంత్....

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్: 24: మంగళవారం:**

జమ్మికుంట పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి చేనేత సమైక్య సంగం, ఉపాధ్యక్షులు, సిలివేరు శ్రీకాంత్ నేత, మంగళవారం రోజున శాసనమండలి సభ్యురాలు, విజయశాంతి నీ, తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిలివేరు శ్రీకాంత్ నేత మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని, తల్లి తెలంగాణ పార్టీని స్థాపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేశారని, కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం గ్రహించి, శాసనమండలి సభ్యురాలుగా అవకాశం కల్పిస్తామని చెప్పగానే, తల్లి తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారని, రాబోవు కాలంలో మంత్రివర్గంలో హోం మంత్రిగా అవకాశం కల్పించాలని, కాంగ్రెస్ అధినాయకత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ బీ.సీ. సెల్ అధ్యక్షులు కృష్ణమోహన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుమార్. తదితరులున్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 23)**



చిగురు మామిడి మండలం ముల్కనూరు మోడల్ స్కూల్ లో మాదకద్రవ్యాలపై మంగళవారం పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంపై మదకద్రవ్యాల దుష్ప్రభావం వాటి నివారణకు చర్యలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. అనంతరం విద్యార్థు లతో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ మాట్లాడుతూ చదువుకునే పిల్లలు మాదాకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా వాటిని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సందర్బంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ యాదవ్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రైతుల పంట పెట్టుబడికి వెన్నుదన్నుగా రైతు భరోసా నిధులు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్24(ప్రజాతీర్పు):**

సచివాలయం ప్రాంగణంలో మంగళవారం జరిగిన రైతుభరోసా సంబరాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులతో మాట్లాడారు. హైదరాబాదులోని రైతునేస్తం వేదిక నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రితో పాటు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్మల్ గ్రామీణమండలంలోని న్యూ పోచంపాడ్ గ్రామ రైతు వేదికలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా పథకం ద్వారా విత్తనాలు, ఎరువులు, యాంత్రికరణ పనుల కోసం అవసరమైన పెట్టుబడి సహాయం అంది రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని 1లక్ష 85 వేల 116 మంది రైతుల ఖాతాల్లో 260కోట్ల 80లక్షల నిధులు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి నువ్వు రాజకీయ బ్రోకరివి

- బి.జె.పి.ని విమర్శిస్తే నీకు పుట్టగతులు ఉండవు...
- బండి సంజయ్ పరిణతి చెందిన నాయకుడు

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్ :24: మంగళవారం:**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రెండోసారి కరీంనగర్ ఎం.పీ.గా ఎన్నికై జూన్( 4). వ తేదీకి సరిగ్గా ఏడాది కాలం పూర్తయింది. రెండోసారి ఎం.పీ.గా ఎన్నికైన తరువాత బండి సంజయ్ కుమార్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంత్రివర్గంలో చోటు దక్కింది. గత ఏడాది జూన్( 9).న కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన, బండి సంజయ్ ఒకవైపు హోంశాఖలో తనకు అప్పగించిన పనుల్లో బిజీ.బిజీ.గా ఉంటూనే, తనకు రాజకీయ జన్మనిచ్చి రెండుసార్లు ఎం.పీ.గా అవకాశం కల్పించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారనే అంశంపై ప్రజల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది,మంత్రిగా తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం వినియోగించడంలో బండి సంజయ్ కుమార్, చాలా మేరకు సక్సెస్ అయ్యారు. పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తొలిఏడాదిలోనే వేల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు .చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కరీంనగర్ జగిత్యాల జాతీయ రహదారి విస్తరణ పనులకు మరో రెండు వారాల్లో టెండర్ ప్రక్రియను ప్రారంభించి...అతి త్వరలోనే విస్తరణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ.(2) వేల కోట్లకుపైగా నిధులను జాతీయ రహదారి విస్తరణ పనులకు ఖర్చు చేయనున్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రతి మండలానికి రూ(.2) కోట్ల నిధులను ఖర్చు చేసి ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో రోడ్లను నిర్మించారు. సగటున ఒక్కో గ్రామానికి రూ.(5) లక్షల రూపాయలు అంతర్గత రోడ్లకు ఖర్చు చేశారు. ఆధునీకరణ పనుల్లో భాగంగా, కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం రూ(.33) కోట్లకుపైగా ఖర్చు చేసి అద్భుతంగా తీర్చిదిద్దారు. ఇటీవలే కరీంనగర్ రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించిన విషయం తెలిసిందే. వీటితోపాటు కరీంనగర్, ఉప్పల్ ఆర్వోబీ, నిర్మాణంలో జాప్యం జరుగుతున్న విషయాన్ని గుర్తించిన కేంద్ర మంత్రి పలుమార్లు సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై, వాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆగస్టు నాటికి ఉప్పల్ ఆర్వోబీ, పనులు పూర్తి కాకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన విషయం తెలిసిందే. అట్లాగే కరీంనగర్, తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణంలో ఇబ్బందులను అధిగమించేందుకు రైల్వేశాఖ, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి వాటిని అధిగమించేలా చేయడంతోపాటు పనులను వేగవంతం చేయించడంలో సఫలీకృతులయ్యారు. కరీంనగర్ నుండి తిరుపతి వెళ్లే రైలు గతంలో వారానికి ఒకసారి మాత్రమే వచ్చేది. దానిని, రెండుసార్లు పొడిగించేలా చేసిన కేంద్ర మంత్రి ఇకపై, వారానికి( 4) సార్లు రైలు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతోపాటు ఈ మేరకు రైల్వే శాఖ ఉన్నతాధికారులకు లేఖ కూడా రాశారు. అతి త్వరలో దీనిపై సానుకూల నిర్ణయం రాబోతోంది. ఇవే కాకుండా, సిరిసిల్ల, సిద్దిపేట, జిల్లాల్లో సైనిక్ స్కూళ్ల ఏర్పాటు కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా కృషి చేశారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ,బండి సంజయ్ వినతికి సానుకూలంగా స్పందించడంతోపాటు సైనిక్ స్కూళ్ల ఏర్పాటుకు సుముఖత తెలిపారు. అతి త్వరలోనే అవి కార్యరూపం దాల్చబోతున్నాయి. సిరిసిల్ల, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో నవోదయ స్కూళ్ల ఏర్పాటు చేయించడంలోనూ, బండి సంజయ్ చూపిన చొరవ మరువలేనిది. పలుమార్లు సంబంధిత కేంద్ర మంత్రి, అధికారులను కలవడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు తెప్పించి ఆయా స్కూళ్ల మంజూరు చేయించారు. అతి త్వరలోనే ఈ రెండు ప్రాంతాల్లో నవోదయ స్కూళ్లు ఏర్పాటు కాబోతున్నాయి. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో టెక్నికల్ యూనివర్శిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినప్పటికీ అవి ఇంకా కార్యరూపం దాల్చలేదు, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకునే అవకాశముంది. దీనితోపాటు వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రసిద్ధ ఆలయాలను టూరిజం సర్క్యూట్ గా మార్చాలని, బండి సంజయ్ పలు ప్రతిపాదలను కేంద్రానికి పంపారు. అందులో భాగంగా సాక్సి (%హా.హా.జ.నా.×%) పథకం కింద ఆయా ఆధ్యాత్మిక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. అతి త్వరలోనే దీనిపై విధాన నిర్ణయం వెలువడనుంది. అలాగే, శాతవాహన వర్శిటీ పరిధిలో లా కళాశాల మంజూరు చేయించడంలోనూ బండి సంజయ్ సక్సెస్ అయ్యారు. సంబంధిత వర్శిటీ వీ.సీ, అధికారులు, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టుకుని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కలిసి లా కాలేజీ మంజూరు చేయించారు. ఈ ఏడాది నుండి లాకాలేజీలో అడ్మిషన్లు కూడా ప్రారంభం కాబోతున్నాయి. అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ పార్క్, స్పోర్ట్స్ రిక్రియేషన్ సౌకర్యాల కల్పించాలని బండి సంజయ్ చేసిన ప్రతిపాదనకు కేంద్ర క్రీడా శాఖ సుముఖత వ్యక్తం చేసింది. కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కోసం బండి సంజయ్ కృషి మరువలేనిది. ఎట్టి పరిస్థితుల్లోనూ, కరీంనగర్ లో ఈ.ఎస్.ఐ .ఆసుపత్రిని ఏర్పాటు చేయాల్సిందేనంటూ గట్టి పట్టుదలతో ఉన్న బండి సంజయ్ ఇదే విషయంపై పలుమార్లు ఈ అంశాన్ని కేంద్ర మంత్రితోపాటు, సంబంధిత శాఖ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బండి సంజయ్ ఒత్తిడితో ఈ.ఎస్.ఐ .ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్ర కార్మిక శాఖ సుముఖత వ్యక్తం చేసింది. అతి త్వరలోనే కరీంనగర్ లో ఈ.ఎస్.ఐ .ఆసుపత్రి ఏర్పాటు కానుందని బండి సంజయ్ ఇటీవలే ప్రకటించిన విషయం విదితమే. కరీంనగర్ ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న డంప్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపడంలోనూ బండి సంజయ్ సక్సెస్ అయ్యారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు కరీంనగర్ కు రప్పించి ఆ సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడంతోపాటు తగిన నిధులను కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నారు. సీ.ఎస్సార్ .నిధులను రాబట్టి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు బండి సంజయ్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఈ ఏడాది రూ.(5). కోట్ల నిధులను రాబట్టి వేములవాడ, హుస్నాబాద్, హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక వైద్య పరికరాలను అందించారు. వీటి ద్వారా పేదలకు ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి. అట్లాగే ఈ ఏడాది (10).వ తరగతి చదివే( 6 ).వేల మంది బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్లను అందించేందుకు సిద్ధమయ్యారు. డ్రాపవుట్స్ తగ్గించడంతోపాటు( 10).వ తరగతి చదివే అమ్మాయిలు స్పెషల్ క్లాస్ లకు హాజరై ఆలస్యమైనా ఇంటికి వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకే ఈ సైకిళ్లను అందించనున్నారు. అందుకోసం ఎంత ఖర్చైనా వెనుకాడకుండా ప్రముఖ బ్రాండ్ కంపెనీ నుండి సైకిళ్లకు ఆర్డర్ ఇచ్చారు. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో (10).వ తరగతి చదివే బాలికలందరికీ ఆయా సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు ఎంపీ కార్యాలయం వెల్లడించింది. కేంద్ర మంత్రిగా బిజీ.బిజీ.గా గడుపుతున్నప్పటికీ తనకు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు మాత్రం నిత్యం అందుబాటులో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా వారానికి రెండు, మూడు రోజులు కరీంనగర్ కు విచ్చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ , జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు , మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్ , భూత అధ్యక్షుడు దొగుల రవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ వ్యతిరేక దిన సదస్సును విజయవంతం చేయాలి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 23 )**



బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్న ఎమర్జెన్సీ వ్యతిరేక దిన సదస్సును విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం కరీంనగర్ లో బీజేపీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 25, 1975 అర్ధరాత్రి దేశంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి , ఎమర్జెన్సీ విధించిందని తెలిపారు. దేశంలో ఎమర్జెన్సీ రోజులు ఆ చీకటి రోజులని, అలాంటి ఎమర్జెన్సీకి 50 ఏళ్లు గడిచిన సందర్భంగా కరీంనగర్ బిజెపి ఆధ్వర్యంలో బుధవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఈఎన్ గార్డెన్లో సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి, ప్రధాన వక్తగా మాజీ గవర్నర్ లిచెన్నమనేని విద్యాసాగర్ రావు హాజరవుతారని తెలిపారు. బిజెపి శ్రేణులందరూ ఇట్టి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నబోయిన ఓదెలు , మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి, కళ్లెం వాసుదేవ రెడ్డి, వైదరామానుజం దండు కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ దు బాల శ్రీనివాస్, వంగల పవన్, బండ రమణారెడ్డి, దూలం కళ్యాణ్, రాజు, శ్రీనివాస్, తణుకు సాయి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 24**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ %దీ=హా% మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గారి పై %న్ణ% లో పలు ప్రాంతాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని %దీ=హా% నాయకులు ఏసిపి రవికుమార్ కి ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా బెల్లంపల్లి టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గారి రాజకీయంగా ఎదుగుదల ఓర్వలేక ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేక కొంతమంది కావాలని దుష్ప్రచారం చేయడం సరికాదని అన్నారు, సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యాలను చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ని కోరారు.

# " అమ్మ పేరుతో ఒక చెట్టు " మహా యజ్ఞం

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిజి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 23 )**



ప్రధాని నరేంద్ర మోడీ " అమ్మ పేరుతో ఒక చెట్టు " అనే మహా యజ్ఞాన్ని ప్రారంభించారని, ఈ మహా యజ్ఞం ప్రారంభించిన నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా 100 కోట్ల మొక్కలు నాటబడ్డాయని , అమ్మ పేరు పై చెట్టు పెంచడం మహత్తర కార్యక్రమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. భారతీయ జనతా రాష్ట్ర పార్టీ సూచన మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క అనే నినాదం ,ప్రోగ్రాంలో భాగంగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తాజా మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని రామచంద్రపూర్ కాలనీలో స్థానిక మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని , ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ ఓవైపు అమ్మకు గౌరవం కల్పిస్తూనే , మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా తల్లి లాంటి ప్రకృతిని కాపాడుకున్న వారిమవుతామని వివరించారు. ఈ సృష్టిలో మనుషులే కాకుండా సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందకరంగా ఆరోగ్యంగా కొనసాగాలంటే కచ్చితంగా స్వచ్ఛమైన గాలి , నీరు ఉండాలని తెలిపారు. గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలని, తద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని చక్కని కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధాని మోదీ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రజలకు పార్టీ శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు , రాష్ట్ర పార్టీ సూచన మేరకు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా భారీ ఎత్తున చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఈ సునీల్ రావు, ప్రోగ్రాం కన్వీనర్ దూలం కల్యాణ్ , బండ సుమ , దేశ శిల్పా, గాయత్రి, ప్రేమలత, చంద్రకళ ,తేజశ్రీ, కొత్తపల్లి అరుణ, కొత్త మహేందర్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్ తిప్పారపు శ్రీనివాస్ , బొడ్ల శ్రవణ్, విమల్, రమేష్, పాక ప్రసాద్, దామసాయి, సంతోష్, ?మహేష్ తదితరులతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై

# నిరంతరం ఉద్యమించాలి

**సీ.పీ.ఎం. జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి...**

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్ :24: మంగళవారం:**



ప్రజలు స్థానికంగాఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి. వాటి పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించాలని సి.పి.ఎం. పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున జమ్మికుంట మండల కమిటీ సమావేశం కామ్రేడ్ జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ... గ్రామాలలో ,పట్టణ ,కేంద్రంలో ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను అధ్యయనం చేసి ఎక్కడికక్కడ నిర్దిష్ట కార్యాచరణతో ఆందోళన, పోరాటాలు నిర్వహించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు నిరంతర పోరాటాలు చేయాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించాలన్నారు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఉద్యోగాలు లేని యువతకు నిరుద్యోగ భృతి కేటాయించాలని డిమాండ్ చేశారు. యాసంగి రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి( 5 )లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ జోక్యం లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన( 6) గ్యారంటీ పథకాలకు రేషన్ కార్డు అనుసంధానం చేస్తున్నారు కాబట్టి రేషన్ కార్డు లేనటువంటి అర్హులకు వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా అనుకూల నిర్ణయాలను స్వాగతిస్తూనే ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు.పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. మహిళలకు నెలకు (2500) రూపాయలు వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో పెండింగ్లో ఉన్న రెండవ దఫా దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు తయారు చేస్తుందన్నారు.( 29) కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కూల్ గా చేసిందని, కార్మికుల శ్రమను పెట్టుబడుదారులు దోచుకునేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ సామాజిక, ఆర్థిక భద్రతకు విఘాతం కలిగిస్తుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తెస్తూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి వేసిందన్నారు. ఎమ్మెస్పీకి చట్టబద్ధత కల్పించకుండా దళారుల దోపిడీకి ఊతమిస్తుందన్నారు. దేశంలో అన్నదాతల ఆత్మహత్యలు పెరిగిపోయాయి అన్నారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించాలని సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, దండి గారి సతీష్, చల్ల కుమార్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల పాలాభిషేకం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్24(ప్రజాతీర్పు):**

రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాలో జమ చేయడాన్ని హర్షిస్తూ నిర్మల్ నియోజకవర్గం లోని ఆయా మండల కేంద్రాలతో పాటు నిర్మల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మంగళవారం రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని కొనియాడారు. సంబురాలు జరుపుకున్నారు. రైతులు ఒకరికొకరు మిఠాయి లు తినిపించుకున్నారు.బాణసంచా కాల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ ఏర్పడ్డాక అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ,సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమా భీమ్ రెడ్డి ,అబ్దుల్ హాది,వివిధ మండల పార్టీ అధ్యక్షులు కుంట వేణుగోపాల్ ,బొల్లోజి నర్సయ్య ,మధుకర్ రెడ్డి,ఓడ్నాల రాజేశ్వర్,భుజంగా శ్రీనివాస్ రెడ్డి ,తక్కల సాగర్ రెడ్డి ,ఇంద్రకరణ్ రెడ్డి ,ఆత్మ కమిటీ చైర్మన్ కొండ్రు రాంరెడ్డి ,పీసీసీ సభ్యులు సాదా సుదర్శన్ ,రఘునందన్ రెడ్డి ,ప్రతాప్ రెడ్డి,ఈటల శ్రీనివాస్ ,మొహమ్మద్ రఫీ,అట్ల పోతారెడ్డి,రాథోడ్ సంతోష్ ,కాలగిరి గంగారెడ్డి,ఏనుగు లింగారెడ్డి,రాజమొహమ్మద్,రొడ్డ మారుతి ,విలాస్ రావు ,నవీన్ ,అంబేకర్ ప్రసాద్,రాజనరసింహ రెడ్డి,వెంకట్రామ్ రెడ్డి ,కుంట పద్మకర్,విలాస్ ,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా సంబరాల్లో రైతులతో సీఎం ముఖాముఖి

- రాష్ట్రవ్యాప్తంగా రైతులకు 9 వేల కోట్ల భరోసా - రామడుగులో 13.98 కోట్ల జమ

**ప్రజాతీర్పు ప్రతినిధి, రామడుగు జూన్ 24**

రాష్ట్ర వ్యాప్తంగా గడచిన 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా మంగళవారం రైతు భరోసా సంబరాలు పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలో మంగళవారం నాటికి 13,671 మంది రైతులకు మొత్తం రూ.13,98,66,837 నేరుగా ఖాతాల్లో జమ చేసినట్టు మండల వ్యవసాయాధికారి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రామడుగు రైతు వేదికలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ముదిరాజ్, తహసీల్దారు రాజేశ్వరి, వ్యవసాయ విభాగం అధికారి సుమాంజలి, గోవర్ధన్, క్లస్టర్ రైతులు, రంగ సాయి పల్లి రైతు వేదికలో పాక్స్ కొక్కెరకుంట చైర్మన్ మురళి కృష్ణా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి త్రివేదిక, ఏఈఓలు రమేష్, రమ్య, క్లస్టర్ రైతులు, గోపాలరావుపేట రైతు వేదికలో ఎంపిడిఓ రాజే శ్వరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, ఏఈఓలు అనంత్, సంపత్ పాల్గొన్నారు.

## జాతీయ కామర్స్ సమావేశంలో డాక్టర్ కాంపల్లి శంకర్ పేపర్ ప్రజెంటేషన్

- తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ఆరవ వార్షిక సమావేశంలో...
- వికసిత్ భారత్ ఏ 2047 ట్రాన్స్ఫర్మేటివ్ రోల్ ఆఫ్ కామర్స్ లో భాగంగా..
- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి హాజరైన కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్



**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 24**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ మంగళవారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో జరిగిన కామర్స్ సమావేశంలో పరిశోధన పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ఆరవ వార్షిక సమావేశం సందర్భంగా వికసిత్ భారత్ 2047 ట్రాన్స్ఫర్ వే టు రూల్ ఆఫ్ కామర్స్ అనే ప్రత్యేక సదస్సును నిర్వహించారు. తెలంగాణ విశ్వవిద్యాలయ కామర్స్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రిన్సిపాల్ మరియు కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ హాజరయ్యారు.టూరిజం మీట్స్ ఫైనాన్స్.. గ్రీన్ ఇన్వెస్ట్మెంట్స్ ఫర్ ఏ సస్టేనేబుల్ ఫ్యూచర్" అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. పర్యాటక రంగం.. ఆర్థిక రంగం.. పెట్టుబడి రంగం.. స్థిరమైన భవిష్యత్తు అనే అంశాల మేళవింపుగా పలు విషయాలు చర్చించారు. ఆయన ప్రస్తావించిన ఆయా విషయాలను ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్ట రెడ్డి, తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు, రిజిస్టర్ ప్రొఫెసర్ మాదారపు యాదగిరి, డీన్ మరియు హెడ్ గోపిశెట్టి రాంబాబు ప్రొఫెసర్ పురుషోత్తం రావు ప్రొఫెసర్ చెన్నప్ప ప్రొఫెసర్ రవికుమార్ జాస్తి . అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. రాజ్ కుమార్ డాక్టర్ జి .శ్రీనివాస్ ప్రొఫెసర్లు అసోసియేట్ ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు యూనివర్సిటీ బోధన సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల నిర్మూలనపై ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాతీర్పు ప్రతినిధి, రామడుగు జూన్ 24**

మండల స్థాయిలో మాదకద్రవ్యాల నిర్మూలన మరియు అవగాహన పెంపొందించేందుకు మంగళవారం నిర్వహించిన వివిధ పోటీలలో రామడుగు మండలంలోని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్ ) విద్యార్థులు ఆకర్షణీయమైన ప్రతిభను కనబరిచారు. వ్యాసరచన విభాగంలో ఆర్. స్రవంతి ప్రథమ స్థానం, చర్చా విభాగంలో సి.హెచ్. అశ్విత, ఎం. శరణి ప్రథమ స్థానాన్ని సాధించారు. నినాదాల విభాగంలో విద్యార్థిని దీక్షిత ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ప్రథమ స్థానాలు సాధించిన విజేతలకు బహుమతులను అందజేశారు. మండల విద్యాధికారి వేణుకుమార్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మనోజ్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు రమేష్, సైన్స్ ఉపాధ్యాయుడు రత్నాకర్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సమావేశం

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 24**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు నెన్నెల మండలం మధ్యానం 3:30 గంటలకు గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సమావేషం అయ్యారు అందులో భాగంగా నెన్నెల మండల కేంద్రంలోనీ రైతు రైతు వేదిక లో ఏర్పాటు చేసిన సీఎం విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ఎంపిడిఓ దేవేందర్ %రాజూ% మరియు ,రైతు,సోదరులు, నాయకులు హాజరు కావటం జరిగింది ఇట్టి కార్యక్రమం అనంతరం... నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్ గొల్లపల్లి మాజీ ఎంపిటిసి బొమ్మెన హరీష్ గౌడ్ మాట్లాడుతూ .. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునీ రైతన్న కన్నులో సంతోషాన్ని నింపుతూ రైతు భరోసా కల్పించి రైతన్న అండగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జనం మెచ్చిన బెల్లంపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి గార్ల చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగింది అనంతరం %జవీ=ఖీ% చెక్కులు లబ్ధి దారులకి అందజేయటం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు బానేష్,గడ్డం సాంబ మూర్తి గౌడ్,సుంకరి శ్రీనివాస్,తోట శ్రీనివాస్, ప్రకాష్ రావు, తిరుపతి రెడ్డి గారు,గట్టు శివలింగు, మోహిద్ ఖాన్,బొమ్మెన రాజా గౌడ్, పోషి రెడ్డి , ధారవత్ విజయ్, మరియు యువకులు బుక్య రవి, మిట్ట వెంకటేష్ ,మంచర్ల సాయి, రాచర్ల రాజేష్, కర్నకొండ రాజమౌళి,ప్రతాప్ రెడ్డి, లింగయ్య, రాజారాం,సీతారాం, మహిళలు,కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## 12 మహిళా సంఘాలకు కోటి యాభై లక్షల రుణం



**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి శ్రీ వెంకటేష్ జూన్ 24**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలో మహిళా సంఘాలకు బంపర్ ఆఫర్ వర్తించింది. బెల్లంపల్లి మున్సిపాలిటీలో చేపట్టిన వందరోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బెల్లంపల్లి బ్రాంచ్ 12 మహిళా సంఘాలకు 150 లక్షల రుణాలు మంజూరు చేశారు ఈ మేరకు పోటీ 50 లక్షల రుణం చెప్పును 12 మహిళా సంఘాల ఆర్పీలు మహిళలకు అందజేశారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు,బ్రాంచ్ మేనేజర్ బుచ్చయ్య,ఫీల్డ్ ఆఫీసర్ రావణ్,మెప్మా టిఎంసి డి దుర్గయ్య,సీఓ కిషోర్, మెప్మా ఆర్పీలు ఆయా మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## మంత్రి పొన్నం కృషితోనే

# ఇంజనీరింగ్ లా కాలేజీ మంజూరు

**ఆర్టీఏ జిల్లా సభ్యులు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్**

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 24)**




కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయానికి నూతనంగా మంజూరైన ఇంజనీరింగ్ లా కళాశాలకు ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభిస్తూ తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని ఇందిరా చౌక్ వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఆర్టిఏ జిల్లా సభ్యులు పడాల రాహుల్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాళాభిషేకం చేసి, మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ లా కాలేజి హుస్నాబాద్ ఇంజనీరింగ్ కాలేజికి అడ్మిషన్లు ప్రారంభిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కు జిల్లా యూత్ కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. గత 10 సంవత్సరాలుగా కరీంనగర్ కు ఒక్క విద్యా సంస్థ కూడా రాకపోవడంతో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య కు ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ఏర్పడగానే కరీంనగర్ జిల్లా శాతవాహన యూనివర్సిటీ కి ఇంజనీరింగ్, లా కాలేజీ మంజూరు చేశారని తెలిపారు. ప్రతి విభాగంలో 60 సీట్లతో మొత్తం 240 మంది విద్యార్థులకు ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు తరగతులు ప్రారంభం అవుతాయని అన్నారు. అలాగే ఎల్ఎల్బి ఎల్ఎల్ఎం కోర్సులకు 60 సీట్ల చొప్పున అడ్మిషన్లు జరుగుతాయని అన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గడచిన పదేళ్లలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని, యూనివర్సిటీలకు కనీసం వైస్ ఛాన్సర్ లను కూడా నియమించలేదని ఆరోపంచారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొద్దిరోజుల్లోనే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల ఆరోగ్యం సంక్షేమం విషయంలో ఎన్నో విప్లవత్మక మార్పులు తీసుకురావడం జరిగిందని అన్నారు. కాస్మెటిక్ మెస్ చార్జీలను పెంచి వారి ఆరోగ్య భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని పేర్కొన్నారు.గత పది సంవత్సరాలుగా కరీంనగర్ కి ఒక విద్యాసంస్థ కూడా రాలేదని, సుధీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న ఇంజనీరింగ్ ,లా కాలేజి తరగతులు ఈ సంవత్సరం నుండి ప్రారంభం అవుతుండడంతో కరీంనగర్, హుస్నాబాద్ ప్రజలు గ్రామగ్రామాన సంబరాలు నిర్వహిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లి అధ్యక్షులు పంజాల కృపాసాగర్, నగర అధ్యక్షులు ఉప్పరి విశాల్ జిల్లా ఉపాధ్యక్షులు కిమ్ ఫహద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజీమ్, జిల్లా అధికార ప్రతినిధి మాడుగుల ప్రవీణ్, కరీంనగర్ ఉపాధ్యక్షులు అఖిలేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొయ్యేడి వేణు, రూరల్ మండల అధ్యక్షులు ప్రశాంత్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ఉదయ్,తిమ్మాపూర్ మండల అధ్యక్షులు మణికంట, రామడుగు మండల అధ్యక్షులు పరశురాం , కరీంనగర్ జిల్లా లోని వివిధ నియోజకవర్గ , మండల, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ,,

- రైతుల అకౌంట్లలో 9 వేల కోట్ల రూపాయలు జమ,,
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి (జూన్ 25)**

రైతుభరోసా కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతుల అకౌంట్లలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసిన శుభసందర్భంగా, హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా దుద్దెడ రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కె. హైమావతి హాజరయ్యారు. సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్ పర్సన్ గుత్త సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 70 లక్షల పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జడ్పిటీసీ స్థాయి నుంచి నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తనకు ప్రతి ప్రజలు అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమికోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, ఆదిలాబాద్ లో గోండు బిడ్డ లు కొమురం భీమ్ జల్ ,జంగల్, జమీన్ నినాదాలతో పశువులు బాసారని అన్నారు. భూమి చుట్టూ మన జీవితం ముడిపడి ఉందని అన్నారు. వ్యవసాయం దండగ పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ చేయాలని సోనియాగాంధీ ఆశీర్వాదంతో గతంలో డాక్టర్ వైయస్సార్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు పెండింగ్ విద్యుత్ బకాయిలను రద్దు చేసిందని అన్నారు. సోనియాగాంధీ ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఏర్పాటు చేసిన నేటి ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగం మాత్రమేనని అన్నారు. రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులే తమ ప్రాధాన్యత అని అన్నారు. గత పెండింగ్ పెట్టిన 7 వేల 625 కోట్ల రైతు భరోసా బకాయిలను ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే చెల్లించామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల పైగా రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు ఖాతాలలో జమ చేసి రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు రైతులను రుణాలు నుంచి విముక్తి చేశామని అన్నారు. కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యతలు నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర పై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లించిందని అన్నారు.

ప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసేవారని, నేడు ఆ దోపిడి తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ చేస్తున్నామని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని గత పాలకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పుల పాలు చేశారని అన్నారు. రైతుల పేరుతో గత పాలకులు వేల కోట్ల రూపాయల అక్రమంగా సంపాదించారని, వారి హయాంలో రాష్ట్రం దివాళా చేసిందని సీఎం విమర్శించారు.

గతంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసారని, విద్యార్థులకు ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నోటిఫికేషన్ వాయిదా వేయాలని నిరుద్యోగ యువత ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని , మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని, దీనిపై చర్చకు ప్రతిపక్షాలు సిద్ధం కావాలని సీఎం సవాల్ విసిరారు. గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్ల రూపాయలను దోపిడి చేస్తే తాము ఆ డబ్బును పది మందికి ఉపయోగపడేలా వ్యవసాయం చేసే రైతుల కోసం ఖర్చు చేశామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం క్రింద క్యాంటీన్, పెట్రోల్ బంక్, రైస్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు వంటి అనేక వినూత్న వ్యాపారాలను మహిళలతో ప్రారంభిస్తున్నామని అన్నారు. అంబానీ ఆదానీలకు పోటీగా మహిళా సంఘాల చే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు తయారు చేసామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, హైదరాబాదులో శిల్పారామం దగ్గర నాలుగు ఎకరాల స్థలం కేటాయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులు అమ్మకానికి షాపులు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చేతిలో పెట్టామని, ఏక రూప దుస్తులను మహిళా సంఘాలతో కుట్టిస్తున్నామని, పాఠశాలలకు అవసరమైన పనులు కూరగాయలు ఇతర సామాగ్రి సరఫరా బాధితులను కూడా మహిళలకు అప్పగించినట్లు సీఎం తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో కృష్ణా, గోదావరి నదుల పై ఎటువంటి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని సీఎం విమర్శించారు. సీతారామ ఎత్తిపోతల పథకం, దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, బీమా, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి, కృష్ణా నది జలాల పై చర్చకు ప్రతిపక్ష నాయకులు ముందుకు రావాలని, అసెంబ్లీలో చర్చకు స్పీకర్ కు లేఖ రాస్తే వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి అసెంబ్లీ ను సమావేశ పరుస్తారని అన్నారు. 2016 లో గోదావరి నది బనకచర్ల ప్రాజెక్టు అంకురార్పణ పడితే నేడు తమను విమర్శించడం పద్ధతి కాదని అన్నారు. రైతు ను రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాలో జమ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యక్రమాన్ని అన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలని మద్దతు ధర , బ్యాంకుల ద్వారా ప్రయార్టీ సెక్టార్ క్రింద రైతులకు రుణాలు పంపిణీ చేయడం, హరిత విప్లవం వంటి అనేక కార్యక్రమాలను స్వాతంత్రం వచ్చిన తర్వాత తమ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని, రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. గత పాలకులు రైతులకు అందించే డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, మద్దతు ధర, బోనస్, వడ్డీ లేని రుణాలు, పంట నష్టపరిహారం వంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి కేవలం అరకోర రైతు బంధు కార్యక్రమం నిర్వహించిందని, తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తూనే మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టిందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని అన్నారు. మన పథకాలను ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలిస్తున్నారని మంత్రి తెలిపారు. రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్ గాంధీ సూచనల మేరకు ఉత్తమ పాలన సాగుతుందని అన్నారు.

రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలంగాణ రైతాంగం చేసుకుంటున్న సంబరాలలో తాము భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణ మాఫీ పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కూడా రుణమాఫీ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి డిమాండ్ చేశారు. గతంలో మన్మోహన్ సింగ్ హయాంలో రుణమాఫీ జరిగిందని, అనంతరం సీఎం రేవంత్ హయాంలో రుణమాఫీ జరిగిందని అన్నారు. పంట కాలానికి పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, దీనికి సహకరించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు డిప్యూటీ సీఎం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని చేర్యాల డివిజన్ లోని 38710 మంది రైతులకు రూ 484591641, దుబ్బాక డివిజన్ లోని 64515 మంది రైతులకు 654276156 గజ్వేల్ డివిజన్ లోని 52047 మంది రైతులకు 512554847 హుస్నాబాద్ లోని 50751 మంది రైతులకు 624547563 ములుగు లోని 46600 మందికి 437845383 సిద్దిపేట డివిజన్ లోని 60590 మంది రైతులకు 697189866 మొత్తం జిల్లా వ్యాప్తంగా 313213 మంది రైతులకు 3411005456 లను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, ఉద్యానవనశాఖ అధికారి, రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో హాజరైనారు

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఇంజనీరింగ్ మరియు లా కాలేజీలు

- కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు
- సురేష్ గండికోట, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 24)**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఇంజనీరింగ్, లా కళాశాల నిర్వహణకు అనుమతించిన ముఖ్యమంత్రి కి, మంత్రి మండలికి, ఈ కళాశాలల అనుమతి తీసుకురావడంలో ప్రత్యేక కృషి చేసిన కరీంనగర్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గండికోట సురేష్ అన్నారు. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ కళాశాలలో 240 అడ్మిషన్లు 4 కోర్సులు %దీ.వఎష్ట్ర జుజజు , జూజు , ×ు% మరియు %దీ.ువఎష్ట్ర-ూ×% ప్రతి సెక్షన్ కు 60 సీట్లు మొత్తం 240, లా కోర్సు కు సంబంధించి %బూాదీ (60), ూాబీ% 60 సీట్ల చొప్పున ఈ విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి తీసుకొస్తున్నారని, దీనివల్ల ఇంజనీరింగ్ విద్య, లా విద్య లను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది, లా మరియు ఇంజనీరింగ్ కళాశాలలో యూనివర్సిటీ పరిధిలో రావడం వల్ల భవిష్యత్తులో కరీంనగర్ జిల్లా శాతవాహన విశ్వవిద్యాలయం నుండి దేశానికి గొప్ప ఇంజనీర్లను, న్యాయ వాదులను అందించే అవకాశం ఉందని అన్నారు.

## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన శిశుమందిర్ విద్యార్థులు

(ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూనియర్



శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల కరినగర్ విద్యార్థులు కిక్ బాక్సింగ్ టోర్నమెం ట్‌లో విశేష ప్రతిభ కనబరిచారు. తాజాగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు. భవానీ 2 బంగారు పతకాలు, 1 రజత పతకం, అధిరాజ్ 1 బంగారు పతకం, అఖిల 1 బంగారు పతకం సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజమౌళి తెలిపారు. వీరు ఈ నెల 28, 29 వ తేదీలలో మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. విద్యార్థుల కృషి, పట్టుదల వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని, రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు. పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి ఇతర కమిటీ సభ్యులు తెలిపారు.



## ఒక మార్పు - అభివృద్ధికి మలుపు - స్వచ్ఛత పై తొలి అడుగు

మున్సిపల్ కమిషనర్

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి, (జూన్ 25):**

అనే థీమ్ తో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ -మెప్మ వారు మహిళా పొదుపు సంఘములు వారిచే ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకాలు ,మరియు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం లో భాగంగా 40 వార్డ్ లోని %చీ+ూ%'%ం% భవనము లో నిర్వహించబడింది . కమిషనర్‌జి మాట్లాడుతూ స్వయం సహాయక బృందం (%ూ౧+%) నిర్వహించిన ఆహార ఉత్సవంలో మహిళలను శక్తివంతం చేయడంలో మరియు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడంలో ఎస్ హెచ్ జీ ల ప్రాముఖ్యతపై దృష్టి సారించే అవకాశం ఉంది. వారు ఇట్టి ఉత్సవాన్ని సమూహంగా ఏర్పడి ఆదాయ ఉత్పత్తి మరియు ఆర్థిక అభివృద్ధికి ఇట్టి ప్రదర్శన ఉపయోగపడుతుంది . .స్వయం సహాయక బృందాలు (ఎస్ హెచ్ జి స్ )ముఖ్యంగా ప్లాస్టిక్ నిషేధాలు మరియు వ్యర్థాల నిర్వహణ సందర్భంలో, వస్త్ర కవర్లు వంటి పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాలి మరియు వస్త్ర సంచులను ఉత్పత్తి చేయడం మరియు ప్రోత్సహించడం ద్వారా, స్వయం సహాయక బృందాలు పర్యావరణ స్థిరత్వానికి దోహదపడతాయి, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గిస్తాయి మరియు మహిళలను ఆర్థికంగా పెంపొందిస్తుంది . వైస్ చైర్ పర్సన్ మాట్లాడుతు స్వయం సహాయక బృందాలు (ఎస్ హెచ్ జీ స్ )ఏర్పాటు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకాలు ,మరియు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ప్రదర్శన ఎన్ జీ ఓ స్ భవనము లో చేసుకున్నట్టుగా మనం ఒక ప్రత్యక భవనాన్ని ఏర్పాటు చేసుకోవడానికి మేము తోడ్పడతాము అని అన్నారు.స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన వల్ల వారికీ ఆదాయ ఉత్పత్తి మరియు ఆర్థిక అభివృద్ధికి ఒక వేదికగా ఉపయగాపడుతుంది . ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ జింగిటి కనకరాజు , మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్ 23, 32,25,33,42,40 వ వార్డ్ కౌన్సిలర్స్, టీఎంసీ విద్మెయ సాగర్ ,మెప్మ సిబ్బంది ఆర్ పి ఎస్ హెచ్జీ మెంబెర్స్ పాల్గొన్నారు.

## వన్నెతగ్గిన బంగారం.. ఒక్కరోజే రూ.1,470 దిగిన 10 గ్రాముల ధర

దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా పడిపోయాయి. మంగళవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల రేటు రూ.1,470 దిగి లక్ష రూపాయల మార్కుకు దిగువన రూ.99,220 వద్ద స్థిరపడింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) తులం విలువ కూడా రూ.1,350 దిగొచ్చి రూ.90,950 వద్ద నిలిచింది. కాగా, దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ తులం రేటు రూ.900 తగ్గి రూ.98, 900గా నమోదైనట్టు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలియజేసింది.పశ్చిమాసియానేగాక, యావత్తు ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తున్న ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం వల్లే గోల్డ్ మార్కెట్‌లో ఈ రివర్స్ ట్రెండ్ అని నిపుణులు తాజా మార్కెట్ సరళిని విశ్లేషిస్తున్నారు.

## పేదలకు అండగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజ్గిరి ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-**



మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో కలిసి గౌతమ్ నగర్ డివిజన్లోని జయ గిరి లక్ష్మి నరసింహ నగర్ మరియు న్యూ వెంకటేశ్వర్ నగర్, హిల్ టాప్ బస్తి వాసులకు దేవాదాయశాఖ భూములకు సంబంధించిన విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్న వారికి బస్తివాసుల ఇళ్లకు తాళాలు వేసి నోటీసులు అందజేయగా అప్పుడు ఎమ్మెల్యే పరిశీలించి తన సొంత ఖర్చులతో లాయర్ల ద్వారా పర్మినెంట్ స్టే ఆర్డర్ తెప్పించి శాశ్వత పరిష్కారం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, నాయకులు జేపీసీ వెంకన్న బైరు అనిల్ సిద్ధిరాములు,కృష్ణ గౌడ్, కాటంరాజు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## దేశంలో 30కోట్ల 5జీ కస్టమర్లు

గత ఏడాది చివరి నాటికి దేశంలో 5జీ వినియోగదారులు 29 కోట్లకు చేరారని మంగళవారం విడుదలైన ఎరిక్సన్ మొబిలిటీ రిపోర్టులో తేలింది. మొత్తం భారతీయ మొబైల్ వినియోగదారుల్లో ఇది 24 శాతమని పేర్కొన్నది. అలాగే ఒక్కో స్మార్ట్‌ఫోన్ యూజర్ నెలకు 32 జీబీ డాటాను వాడుకున్నారని ఈ తాజా నివేదికలో ఎరిక్సన్ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే 2030కల్లా ఇంచుమించుగా మూడురెట్లు పెరిగి దేశీయ 5జీ సబ్‌స్క్రైబర్లు దాదాపు 98 కోట్లకు చేరుకోవచ్చని (దేశీయ మొబైల్ వాడకందారుల్లో 75 శాతం), నెలకు స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల డాటా వాడకం 62 జీబీని తాకవచ్చని అంచనా వేసింది.

## రైతు భరోసా సంబరాలలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 24**




రైతు నేస్తంబిరైతు భరోసా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ రైతు వేదికలో రైతు భరోసా సంబరాలలో పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో గత తొమ్మిది రోజులలో 70 లక్షల మంది రైతన్నలకు 9 వేల కోట్లు రైతు భరోసా రైతుల ఖాతలో జమ చేసిన ప్రజా ప్రభుత్వం అని అన్నారు బెల్లంపల్లి నియోజకవర్గ రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి తెలంగాణ రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు దీంతోపాటు ఇచ్చిన మాట ప్రకారం 25 లక్షల మంది రైతులకు 21 కోట్ల రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అని అన్నారు ప్రజా అభివృద్ధి , సంక్షేమ, పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు రైతులు పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ప్రతి ఒక్కరికి సేవ చేసే కార్యక్రమాలు చేస్తున్నాను ఎవరిని బాధపెట్టేవారిని కాదు కాకా కుటుంబం అంటేనే మచ్చలేని కుటుంబం అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజలలోకి గడప గడపకి తీసుకువెళ్లాలని అన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవకతవకలు ఎన్ని ఉన్నా తప్పులు లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో రైతులు,ఆర్డీవో హరికృష్ణ, మాజీ జెడ్పిటిసి కారుకూరి రామచందర్ , వ్యవసాయ శాఖ అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# రింకూ సింగ్ పెళ్లి వాయిదా..

న్యూఢిల్లీ: భారత క్రికెటర్ రింగూ సింగ్.. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్.. ఇటీవల నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ ఇద్దరి పెళ్లి నవంబర్ 19వ తేదీన జరగాల్సి ఉంది. కానీ ఆ పెళ్లి వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఇటీవల లక్నోలో చాలా గ్రాండ్‌గా ఎంగేజ్మెంట్ సెర్మనీ జరిగింది. ఆ వేడుకకు మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్, నటి జయా బచ్చన్, భువనేశ్వర్ హాజరయ్యారు. ఓ హిందీ పత్రిక ప్రకారం.. నవంబర్‌లో క్రికెట్ షెడ్యూల్ బిజీగా ఉన్న కారణంగా.. రింకూ తన పెళ్లిని వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. ఇరువురికి చెందిన కుటుంబాలు ఆ వాయిదాకు అంగీకారం తెలిపినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రింకూ, సరోజ్ పెళ్లి జరిగే అవకాశాలు ఉన్నాయి. తుది తేదీని త్వరలో ప్రకటించనున్నారు. పెళ్లి కోసం వారణాసిలోని తాజ్ హోటల్‌ను తొలుత బుక్ చేసుకున్నారు. కానీ క్రికెట్ కమిట్‌మెంట్ వల్ల ఆ పెళ్లి వాయిదా వేసుకోవాల్సి వస్తోంది. ఆ హోటల్‌ను ఇప్పుడ ఫిబ్రవరి చివరినాటికి బుక్ చేసుకున్నారు. జూన్ 8వ తేదీన ఇద్దరి మధ్య రింగ్ సెర్మనీ జరిగింది.టీ20 స్పెషలిస్టు రింకూ.. ఐపీఎల్‌లో కేకేఆర్‌కు ఆడుతాడు. ప్రియా సరోజ్ .. ఎస్పీ టికెట్‌పై మచిలీషహర్ నుంచి గెలుపొందారు.

## పంత్‌ను తప్పుపట్టిన ఐసీసీ.. అతని ఖాతాలోకి ఓ డీమెరిట్ పాయింట్

ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మూడవ రోజు రిషబ్ పంతఅంపైర్లతో అనుచితంగా ప్రవర్తించారు. ఈ నేపథ్యంలో ఐసీసీ అతనిపై చర్యలు తీసుకున్నది. అంపైర్ల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిన కారణంగా.. అంతర్జాతీయ క్రికెట్ మండలి అతన్ని మందలించింది. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ సెంచరీలతో చెలరేగిన పంత్.. ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో సరైన రీతిలో ప్రవర్తించలేదని ఐసీసీ తెలిపింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు ఐసీసీ పేర్కొన్నది. అంతర్జాతీయ మ్యాచుల్లో అంపైర్ల పట్ల సరైన ప్రవర్తన కలిగి ఉండకపోవడాన్ని లెవల్ 1 అఫెన్స్‌గా చూస్తారు. ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.8 ఉల్లంఘించినట్లు ఐసీసీ చెప్పింది.

# లీడ్స్‌లో భారత్‌కు భంగపాటు.. ఇంగ్లండ్‌ను గెలిపించిన డకెట్, రూట్..!






**ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌ను భారత జట్టు ఓటమితో ఆరంభించింది. అండర్సన్ – తెండూల్కర్ ట్రోఫీలో హెడింగ్లే టెస్టులో ఇంగ్లండ్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. ఐదో రోజు తొలి సెషన్లో టీమిండియా పేసర్లు విఫలమవ్వగా.. 371 పరుగుల లక్ష్యాన్ని స్టోక్స్ సేన అలవోకగా ఛేదించింది.**

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌ను భారత జట్టు ఓటమితో ఆరంభించింది. అండర్సన్ %–% తెండూల్కర్ ట్రోఫీలో హెడింగ్లే టెస్టులో ఇంగ్లండ్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. ఐదో రోజు తొలి సెషన్లో టీమిండియా పేసర్లు విఫలమవ్వగా.. 371 పరుగుల లక్ష్యాన్ని స్టోక్స్ సేన అలవోకగా ఛేదించింది. ఐదు టెస్టుల సిరీస్‌లో 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో శార్దూల్ ఠాకూర్(2–51), ప్రసిధ్ కృష్ణ(2–92)లు హడలెత్తించగా.. లంచ్ తర్వాత ఆశలు చిగురించాయి. కానీ, బెన్ డకెట్(149) బజ్ బాల్ విధ్వంసానికి జో రూట్(53 నాటౌట్) సూపర్ ఫిఫ్టీతో రాణించాడు. వికెట్ కీపర్ జోష్ టంగ్(44 నాటౌట్) ధనాధన్ ఆడడంతో స్టోక్స్ సేన సునాయసంగా విక్టరీ కొట్టింది. దాంతో, టీమిండియా కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లో విజయంతో సిరీస్‌లో ఆధిక్యంలోకి దూసుకెళ్లాలనుకున్న శుభ్‌మన్ గిల్ సేన ఆశలు ఆవిరయ్యాయి.

**డకెట్, రూట్ మెరవగా..**

రసవత్తరంగా సాగుతూ అభిమానుల్లో ఉత్కంఠ రేపిన హెడింగ్లే టెస్టులో టీమిండియాకు షాకిచ్చింది ఇంగ్లండ్. రెండో ఇన్నింగ్స్‌లో 400 ప్లస్ కొట్టే అవకాశాన్ని చేజార్చుకున్న గిల్ సేన.. అందుకు భారీ మూల్యం చెల్లించుకుంది. 371 పరుగుల ఛేదనలో ఆతిథ్య జట్టు బ్యాటర్లకు కళ్లెం వేయలేకపోయారు భారత పేసర్లు. ఐదో రోజు తొలి సెషన్‌లో స్టోక్స్ సేన ఆధిపత్యం చెలాయించగా.. రెండో సెషన్‌లో భారత బౌలర్లు వికెట్లతో చెలరేగారు. లంచ్ తర్వాత ఓపెనర్ జాక్ క్రాలే(65)ను ఔట్ చేసి ప్రసిధ్ కృష్ణ(2–69) తొలి బ్రేక్ ఇవ్వగా.. వరుణుడి బ్రేక్ తర్వాత శార్దూల్ ఠాకూర్(2–25) రెచ్చిపోయాడు. వరుస బంతుల్లో రెండు కీలక వికెట్లతో ఇంగ్లండ్‌ను గట్టి దెబ్బ తీశాడు. సెంచరీతో క్రీజులో పాతుకుపోయిన ఓపెనర్ బెన్ డకెట్(149)ను వెనక్కి పంపిన అతడు.. ఆ తర్వాత హ్యారీ బ్రూక్(0)ను డకౌట్‌గా పెవిలియన్ చేర్చి హ్యాట్రిక్‌పై నిలిచాడు. అయితే.. బెన్ స్టోక్స్(33 నాటౌట్) వికెట్ కాపాడుకున్నాడు. శార్దూల్ విజృంభణతో 253కే నాలుగు వికెట్లు కోల్పోయిన ఆతిథ్య జట్టు విజయం కోసం శ్రమించాల్సిన పరిస్థితిలో పడింది. టీ బ్రేక్ సమయానికి స్టోక్స్ సేన 269 పరుగులు చేసింది. అయితే.. ఆఖరి సెషన్లో జడేజా బౌలింగ్‌లో స్వీప్ షాట్లకు యత్నించిన స్టోక్స్.. గిల్ చేతికి చిక్కాడు. కానీ, జో రూట్(53 నాటౌట్) మాత్రం పట్టుదలగా వికెట్ కీపర్ జోష్ టంగ్(44 నాటౌట్) బౌండరీలతో విరుచుకుపడ్డాడు. జడేజా ఓవర్లో అతడు 4, 6, 4 బాదగా ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది.

**ఐదు సెంచరీలు కొట్టినా..**

లీడ్స్‌లోని హెడింగ్లే మైదానంలో శుభ్‌మన్ గిల్(147), రిషభ్ పంత్(134), యశస్వీ జైస్వాల్(101)ల సెంచరీలతో తొలి ఇన్నింగ్స్‌లో 471 రన్స్ చేసింది టీమిండియా. అనంతరం ఓలీ పోప్ శతకానికి.. హ్యారీ బ్రూక్ అర్ధ శతకం తోడవ్వగా ఆతిథ్య జట్టు భారీ స్కోర్ దిశగా సాగింది. అయితే.. జస్ప్రీత్ బుమ్రా ఐదు వికెట్లతో స్టోక్స్ సేన నడ్డివిరిచాడు. రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్(137), రిషభ్ పంత్(118)ల సెంచరీలతో మ్యాచ్‌పై పట్టుబిగించినట్టు కనిపించిన గిల్ సేన.. జోష్ టంగ్ విజృంభణతో ఆఖర్లో వరుసగా వికెట్లు కోల్పోయింది. అలవోకగా 400 రన్స్ కొట్టాల్సిన టీమిండియా.. రాహుల్ వికెట్ కుప్పకూలింది. 31 పరుగుల వ్యవధిలోనే చివరి ఐదు వికెట్లు పడడంతో మ్యాచ్ ఇంగ్లండ్ చేతుల్లోకి వెళ్లింది.

# హిట్ కోసం రూట్ మార్చిన ముద్దుగుమ్మ



పెళ్లి ప్రెగ్నెన్సీ కారణంగా సిల్వర్ స్క్రీన్ చందమామకు కెరీర్‌లో కాస్త గ్యాప్ వచ్చింది. కానీ అప్పటికే కాజల్ ఫామ్ తగ్గటంతో రీ ఎంట్రీలో పెద్దగా అవకాశాలు రాలేదు. ముఖ్యంగా కమర్షియల్ హీరోయిన్ రోల్స్‌లో అసలే కనిపించలేదు ఈ బ్యూటీ. గత ఆరేళ్లలో ఈ బ్యూటీ కెరీర్‌లో ఒక్క హిట్ కూడా లేదు. భగవంత కేసరి హిట్ అయినా.. ఆ సినిమాలో అసలు కాజల్ క్యారెక్టర్ ఎందుకు ఉందో ఎవరిక అర్థం కాలేదు. ఈ టైమ్‌లో డిజిటల్ ప్రాజెక్ట్స్‌కు ఓకే చెప్పారు కాజల్. కానీ అవి కూడా అమ్మడి కెరీర్‌ను గాడిలో పెట్టలేకపోయాయి. దీంతో సెకండ్ ఇన్నింగ్స్‌లో బిగ్ బ్రేక్ కోసం వెయిట్ చేస్తున్నారు కాజల్ అగర్వాల్. ఈ టైమ్‌లో కాజల్ షేర్ చేసిన లేటెస్ట్ ఫోటోస్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ ఇయర్ బర్త్ డేను ఫ్యామిలీతో కలిసి మాల్‌దీవ్స్‌లో సెలబ్రేట్ చేసుకున్నారు కాజల్ అగర్వాల్. ఈ ట్రిప్‌కు సంబంధించిన ఫోటోలు తన సోషల్ మీడియా పేజ్‌లో షేర్ చేసిన చందమామ... నెటిజెన్స్‌కు షాక్ ఇచ్చారు. పెళ్లి తరువాత పెద్దగా గ్లామర్ యాంగిల్ చూపించని ఈ బ్యూటీ...,. సడన్‌గా బికినీలో దర్శనమిచ్చారు. బీచ్‌లో చెల్లెలు నిషా అగర్వాల్‌తో కలిసి సింగిల్ పీస్ బికినీలో ఇచ్చిన ఫోజులు ఇప్పుడు సోషల్ మీడియాలో హీట్ పెంచుతున్నారు. సడన్ ఈ రేంజ్ గ్లామర్ చేయటం వెనుక రీజనేంటన్న డిస్కషన్ జరుగుతోంది. స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాల కోసమే కాజల్ ఇంత గ్లామరస్‌గా మారారంటున్నారు నెటిజెన్స్. మరి అమ్మడి కష్టానికి ఎంత వరకు ఫలితం దక్కుతుందో చూడాలి.



# ఈ ముద్దుగుమ్మ ఉంటే బొమ్మ బ్లాక్ బస్టరే.. 90 పర్సెంట్ సక్సెస్ రేట్ లో నేషనల్ క్రష్

మందన్న.. కేరాఫ్ విక్టరీ. ఈమె అడుగు పెడితే బొమ్మ బ్లాక్‌బస్టర్ అంతే. 8 ఏళ్ళ కెరీర్‌లో 90 పర్సెంట్ సక్సెస్ రేట్ మెయింటేన్ చేస్తున్నారు నేషనల్ క్రష్. ఇంత పోటీలో ఇదేం చిన్న విషయం కాదు. తాజాగా కుబేరలోనూ తన పర్ఫార్మెన్స్‌తో మరోసారి మాయ చేసారు రష్మిక. ఇంత సీరియస్ సినిమాలో కామెడీతో నవ్వించారు ఈ భామ. కుబేర సక్సెస్ మీట్‌లో రష్మిక మందన్న సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ అయిపోయారు. నాగార్జున అయితే ఈ భామకు ఫ్రీగా పిఆర్ చేసి పెడుతున్నారు. 2000 కోట్ల స్టార్ అంటూ ప్రతీసారి గుర్తు చేస్తున్నారు. మరోవైపు చిరంజీవి సైతం రష్మికను చూసి తెగ మురిసిపోయారు. చూడాలని ఉందిలో సౌందర్య గుర్తుకొచ్చిందని పెద్ద కాంప్లిమెంట్ ఇచ్చారు.. నాగ్ సైతం క్షణక్షణంలో శ్రీదేవి గుర్తొచ్చిందన్నారు. గత ఏడాదిగా రష్మిక ఫామ్ మామూలుగా లేదు. యానిమల్, పుష్ప 2, ఛావా.. తాజాగా కుబేరా సినిమాలతో నెంబర్ వన్ అయిపోయారు.రష్మికకు పోటీ ఇచ్చే హీరోయిన్ కూడా దగ్గర్లో ఎవరూ లేరు. పాన్ ఇండియన్ సంచలనంగా మారిపోయారు ఈ కన్నడ బ్యూటీ. ప్రస్తుతం రెయిన్ బో, గాళ్ ఫ్రెండ్ లాంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తున్నారు రష్మిక మందన్న.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020